ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 02 సంచిక -41 పేజీలు - 08 వెల - 06/-
శుక్రవారం 23 మే 2025

## పాకిస్థాన్‌ను మోకాళ్లపై
# కూర్చోబెట్టాం

**సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్‌తో జవాబిచ్చాం**
**ఉగ్రవాదులను ఉసిగొల్పితే ఇక అంతే సంగతులు**
**మరోమారు పాక్‌ను హెచ్చరించిన ప్రధాని మోడీ**
**రాజస్థాన్ బికనీర్ వేదికగా పలు స్టేషన్లకు వర్చువల్‌గా ప్రారంభం**



2లో

## గ్రామీణులతో పవన్ కల్యాణ్
# మాటా మంతి



- వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిన పవన్ కల్యాణ్ ..
- మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి నేరుగా వెండితెరను
- వేదికగా రావివలస గ్రామస్తులతో మాట్లాడిన పవన్ కల్యాణ్
- పవన్‌కు సమస్యలు విన్నవించిన గ్రామస్తులు
- అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్న పవన్ కల్యాణ్

2లో



# ఢిల్లీకి సిఎం

**ఢిల్లీకి వెళ్లిన సిఎం చంద్రబాబు - రెండురోజుల పాటు అక్కడే మకాం**

## కేంద్రమంత్రులు పలువురితో భేటీలు

అమరావతి,**మే 22 రిపబ్లిక్ న్యూస్:-**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. శుక్ర, శనివారాల్లో పలువురు కేంద్రమంత్రులను ఢిల్లీలో కలవనున్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు బయలుదేరి వెళ్లారు. గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. శుక్రవారం రక్షణ, హోం, ఆర్థిక, జలశక్తి, ఎలక్ట్రానిక్స్ ఐటీ, శాస్త్ర సాంకేతిక, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రులతో సమావేశం కానున్నారు. మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్, నీటి వనరుల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంపై దృష్టి సారించనున్నారు. నూతన క్రిమినల్ చట్టాల అమలు తీరుతెన్నులపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్వహించే సమీక్షకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. శుక్రవారం ఉదయం 10గంటలకు పునరుత్పాదక ఇంధన శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం అవుతారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఏపీకి సహకారం అందించాలని కోరనున్నారు. ఉదయం 11 గంటలకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమవుతారు. ఃఇఒ డిఫెన్స్ కాంప్లెక్స్, ఊంఒ-ంఓఅం కార్యక్రమం, ఆంధ్రప్రదేశ్‌లో వ్యూహాత్మక రక్షణ, ఏరోస్పేస్ ప్రాజెక్టులపై చర్చించనున్నారు. మధ్యాహ్నం 12గంటలకు జలశక్తి శాఖా మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అవుతారు. మధ్యాహ్నం 1 గంటకు చంద్రబాబును సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ కలవనున్నారు. సాయంత్రం 3 గంటలకు ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చిస్తారు.

మిగతాది 2లో...

## తెలుగు రాష్ట్రాలకు నీటి విడుదల

**తెలుగు రాష్ట్రాలకు కృష్ణా జలాలు: కేఆర్ఎంబీ కీలక ఉత్తర్వులు**
**ఏపీకి 4, తెలంగాణకు 10.26 టీఎంసీలు కేటాయింపు**
**కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఆదేశాలు జారీ**
**శ్రీశైలం, సాగర్‌లో నీటి వినియోగానికి నిర్దిష్ట స్థాయిలు**



2లో



## ఈడీ అన్ని హద్దులూ
# మీరుతోంది.

**సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు**
**తమిళనాడు మద్యం కేసులో ఈడీ దర్యాప్తుపై స్టే**
**ప్రభుత్వ పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు**

న్యూఢిల్లీ**మే 22 రిపబ్లిక్ న్యూస్:-**
తమిళనాడులోని ప్రభుత్వ మద్యం దుకాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చేపట్టిన దాడుల విషయంలో సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడీ “అన్ని హద్దులూ మీరుతోందని”, సమాఖ్య పాలన భావనను ఉల్లంఘిస్తోందని వ్యాఖ్యానిస్తూ, అవినీతి ఆరోపణలపై తదుపరి చర్యలను తక్షణమే నిలిపివేయాలని గురువారం ఆదేశించింది. మిగతాది 2లో...

## రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం
# కనుమరుగు

**చంద్రబాబు ఏడాది పాలనపై జగన్**

- ఏడాది కాలంలోనే చంద్రబాబు
- రూ.1.37 లక్షల కోట్ల అప్పు చేశారన్న జగన్
- లిక్కర్, ఇసుక, మైనింగ్‌లో భారీగా మాఫియా నడుస్తోందని వ్యాఖ్య
- ఈనాడు, కొన్ని మీడియా సంస్థలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన జగన్
- విద్యుత్ కొనుగోళ్లలోనూ పెద్ద స్కామ్ జరిగిందని ఆరోపణ



అమరావతి,**మే 22 రిపబ్లిక్ న్యూస్:-**
తెలుగుదేశం ప్రభుత్వ ఏడాది పాలనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం గత 12 నెలల్లో రాష్ట్రాన్ని అవినీతి, అప్పుల ఊబిలోకి నెట్టిందని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు కూడా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

మిగతాది 2లో...

## నిర్దోషిత్వం నిరూపించుకోండి

**వైఎస్సార్ లాగా జగన్ ఆ మాట ఎందుకు చెప్పలేకపోతున్నారు?: షర్మిల**
**మద్యం కేసులో తప్పు చేయకుంటే జగన్ ఎందుకు వెనుకాడుతున్నారన్న షర్మిల**
**ఏ విచారణకైనా సిద్ధమని జగన్ ఎందుకు చెప్పడం లేదని నిలదీత**



2లో

## వాషింగ్టన్‌లో ఇజ్రాయెల్ దౌత్య సిబ్బందిపై
# కాల్పులు, ఇద్దరు మృతి

**క్యాపిటల్ యూదు మ్యూజియం దగ్గర ఘటన, నిందితుడు ఎలియాస్ రోడ్రిగ్జ్ అరెస్ట్**
**అరెస్ట్ సమయంలో “ఫ్రీ పాలస్తీనా” అంటూ నిందితుడి నినాదాలు**
**హత్యలను తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ మంత్రి జైశంకర్**
**యూదు వ్యతిరేక చర్యేనన్న ట్రంప్**

2లో



# కేసీఆర్‌కు కవిత సంచలన లేఖ

హైదరాబాద్, **మే 22 రిపబ్లిక్ న్యూస్:-**
తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత, తన తండ్రి కేసీఆర్ తీరుపట్ల ఎమ్మెల్సీ కవిత ధిక్కార స్వరం వినిపించారు. పార్టీ తీరుపై నేరుగా కేసీఆర్‌కే ప్రశ్నలు సంధించారు కవిత. తన సందేహాలను వ్యక్తం చేస్తూ గురువారం నాడు కేసీఆర్‌కు సంచలన లేఖ రాశారు కవిత. ఈ లేఖలో బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ వ్యవహారాన్ని పరోక్షంగా ప్రస్తావించారు కవిత. ఇంకా ఈ లేఖలో ఆమె ఏమన్నారు.. కేసీఆర్‌కు ఎలాంటి ప్రశ్నలు సంధించారనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..



%బీఆర్ఎస్ నిర్ణయాలు, వ్యవహారాలపై సూటిగా ప్రశ్నలు సంధిస్తూ పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాశారు ఎమ్మెల్సీ కవిత. పార్టీ లీడర్స్‌కి యాక్సెస్ ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖలో ఆరోపించారు. మై డియర్ డాడీ అంటూ కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత.. బీజేపీతో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుపై తన సందేహాలను వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తు అంశంపై సిల్వర్ జూబ్లీ సభలో కూడా క్లారిటీ ఇవ్వలేదన్నారు. బీజేపీ మీద రెండు నిమిషాలే మాట్లాడారని.. ఆ పార్టీపై ఇంకా బలంగా మాట్లాడాల్సిందని కవిత అభిప్రాయపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుమిగతాది 2లో...

# రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కనుమరుగు

(మొదటి పేజీ తరువాయి)
తెలుగుదేశం ప్రభుత్వ ఏడాది పాలనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం గత 12 నెలల్లో రాష్ట్రాన్ని అవినీతి, అప్పుల ఊబిలోకి నెట్టిందని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు కూడా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

### సంక్షేమం గాలికి.. అటకెక్కిన అభివృద్ధి

ఎన్నికల ముందు సంపద సృష్టిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని మోసాలతో నింపేశారని జగన్ విమర్శించారు. "కాగ్ నివేదికను పరిశీలిస్తే అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదు, సంక్షేమం ఊసే లేదు. ఈ సంవత్సర కాలంలో పెట్టుబడులు తగ్గాయి, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించింది. రాష్ట్ర ఖజానాకు ఆదాయం రావడం లేదు. అదంతా బాబు అనుకూల గజదొంగల జేబుల్లోకి వెళ్తోంది" అని ఆరోపించారు. తమ హయాంలో కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపించామని, అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజలకు మంచి పరిపాలన అందించామని అన్నారు.

### అప్పుల కుప్పగా మార్చారు

చంద్రబాబును 'అప్పుల సమ్రాట్' గా అభివర్ణించిన జగన్.. కేవలం 12 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని ఆర్థికంగా అతలాకుతలం చేశారని ఆరోపించారు. "కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో 13.76 శాతం పెరుగుదల కనిపిస్తే, రాష్ట్ర రెవెన్యూలో కేవలం 3.8 శాతం మాత్రమే వృద్ధి ఉంది. మా ఐదేళ్ల పాలనలో రూ. 3,32,671 కోట్ల అప్పు చేస్తే, చంద్రబాబు కేవలం 12 నెలల్లోనే రూ. 1,37,546 కోట్ల అప్పు చేశారు. మేము ఐదేళ్లలో చేసిన అప్పును చంద్రబాబు ఏడాదిలోనే చేసి చూపించారు. అప్పులు తేవడంలోనూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు" అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మీడియాపై ధ్వజం

కొన్ని మీడియా సంస్థల తీరుపై జగన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "ఈనాడు, టీవీ5, ఆంధ్రజ్యోతి ఒక మాఫియాలా తయారయ్యాయి. సెకీకి సన్మానం అంటూ ఈనాడు నా ఫోటోతో ఒక కథనం ప్రచురించింది. వాస్తవానికి 2021 డిసెంబర్‌లో ఏపీతో సెకీ ఒప్పందం జరిగితే, ఆ తర్వాత రెండేళ్లకు సెకీ చైర్మన్ నియామకం జరిగింది. కానీ, ఈనాడు తప్పుడు కథనాలు రాస్తోంది. ఈనాడు పేపర్‌ను టాయిలెట్ పేపర్‌కు ఎక్కువ, టిష్యూ పేపర్‌కు తక్కువగా చూడాలి. 'దున్నపోతు ఈనితే.. దూడను కట్టేసినట్లు' ఉంది ఈనాడు తీరు. మీడియా అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### స్కాములకు అడ్డాగా రాష్ట్రం

రాష్ట్రంలో లిక్కర్, ఇసుక, క్వార్ట్జ్, మైనింగ్, సిలికా వంటి అన్ని రంగాల్లో మాఫియాలు రాజ్యమేలుతున్నాయని జగన్ ఆరోపించారు. "మైనింగ్ నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా రావడం లేదు. చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నారు. 4 గంటల పీక్ అవర్ కోసమంటూ 24 గంటలకు యూనిట్‌కు రూ.4.60 చొప్పున విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకున్నారు. మా హయాంలో రూ.2.49కే విద్యుత్ కొన్నాం, రాష్ట్ర ఖర్చు తగ్గించాం. ఇప్పుడు విద్యుత్ కొనుగోలులోనూ పెద్ద స్కామ్ జరిగింది" అని ఆయన వివరించారు. ఉర్సా అనే సంస్థకు బిడ్ లేకుండా రూ.2 వేల కోట్ల విలువైన భూమిని అప్పనంగా కట్టబెట్టారని, అమరావతి పేరుతో దోపిడీ స్కాములకు పరాకాష్టగా నిలిచిందని జగన్ ఆరోపించారు. తాము కూటమి ప్రభుత్వం గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నామని, తమ యుద్ధం చంద్రబాబుతోనే కాకుండా, చెడిపోయిన ఎల్లో మీడియాతో కూడా అని ఆయన వ్యాఖ్యానించారు.

# వాషింగ్టన్‌లో ఇజ్రాయెల్ దౌత్య సిబ్బందిపై కాల్పులు, ఇద్దరు మృతి

**హత్యలను తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ మంత్రి జైశంకర్ -ఇది యూదు వ్యతిరేక చర్యేనన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

న్యూఢిల్లీ**మే 22 రిపబ్లిక్ న్యూస్:-**
అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇజ్రాయెల్‌కు చెందిన ఇద్దరు దౌత్య కార్యాలయ సిబ్బందిని ఓ దుండగుడు కాల్చి చంపడం తీవ్ర కలకలం రేపింది. నిందితుడిని అదుపులోకి తీసుకునే సమయంలో "ఫ్రీ పాలస్తీనా" అంటూ నినాదాలు చేయడం గమనార్హం. ఈ దారుణ హత్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తీవ్రంగా ఖండించారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.
వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ యూదు మ్యూజియం సమీపంలో బుధవారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. మ్యూజియంలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తున్న ఇజ్రాయెల్ దౌత్య సిబ్బంది (ఒక పురుషుడు, ఒక మహిళ)పై నిందితుడు కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో వారు అక్కడికక్కడే మృతి చెందారు. నిందితుడిని చికాగోకు చెందిన 30 ఏళ్ల ఎలియాస్ రోడ్రిగ్జ్‌గా గుర్తించారు.
ఈ హత్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తీవ్ర పదజాలంతో ఖండించారు. "వాషింగ్టన్ డీసీలో ఇజ్రాయెల్ దౌత్యవేత్తల హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. వారి కుటుంబ సభ్యులకు, సహోద్యోగులకు మా ప్రగాఢ సానుభూతి. దోషులను చట్టం ముందు నిలబెట్టి శిక్షించాలి" అని జైశంకర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. జైశంకర్ పోస్టుకు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సేర్ స్పందిస్తూ, "ధన్యవాదాలు, ప్రియ మిత్రమా!" అని బదులిచ్చారు.

### ట్రంప్ ఆగ్రహం, దర్యాప్తు

ఈ దారుణ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ద్వేషానికి, రాడికలిజానికి అమెరికాలో స్థానం లేదు. ఈ హత్యలు యూదు వ్యతిరేకతతో జరిగినవే. ఇలాంటి భయంకరమైన ఘటనలు తక్షణమే ఆగాలి" అని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు.
అధికారులు ఈ ఘటన వెనుక ఉన్న ఉద్దేశ్యం, ఏదైనా ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇజ్రాయెల్ కూడా తమ దౌత్య కార్యాలయాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసినట్లు సమాచారం.

# పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం

జయపుర,**మే 22 రిపబ్లిక్ న్యూస్:-**
మన మహిళల సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశామని ప్రధాని మోడీ అన్నారు. మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ను ఉద్దేశించి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని అన్నారు. రాజస్థాన్‌లో పర్యటిస్తున్న సందర్భంగా బికనీర్‌లో ఏర్పాటు చేసిన సభలో పహల్గామ్ గురించి మాట్లాడుతూ.. ఉద్వేగపూరితంగా ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. కేంద్రం త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని గుర్తుచేశారు. మన దళాలు చక్ర వ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయని తెలిపారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్ర దాడికి జవాబుగా 22 నిమిషాల్లోనే ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు చెప్పారు. భారత్‌లో రక్తపుటేర్లు పారించిన వాళ్లను ముక్కలు.. ముక్కలు చేసినట్లు మోడీ పేర్కొన్నారు. మే 7న చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా మరియు హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద గ్రూపులతో అనుబంధంగా ఉన్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారతదేశం ఐక్యంగా ఉందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి 140 కోట్ల మంది భారతీయులను కదిలించిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల గుండెపై దాడి చేశామన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ నివ్వడంతోనే ఇదంతా జరిగిందని మోడీ చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు.. అమాయకులను లక్ష్యంగా చేసుకున్నారని.. మతం ఆధారంగా వేరు చేసి.. మహిళల నుదిటిపై ఉన్న సిందూరాన్ని తుడిచేశారని.. దానికి ప్రతీకారంగానే మన దళాలు వాళ్లను మట్టిలో పాతిపెట్టేశారన్నారు. 140 కోట్ల మంది భారతీయుల హృదయాలను గాయపరిచారు.. అందుకే వాళ్లను ముక్కలు.. ముక్కలు చేశామని వెల్లడించారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల శిబిరాలు నాశనం అయినట్లు



చెప్పారు. త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ వెనక్కి తగ్గిందని తెలిపారు. ఇక అణు బాంబుల భయానికి భారతదేశం వెనుకాడదని మరోసారి మోదీ స్పష్టం చేశారు.'సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది. అణబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన నీరు ఇక పాక్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే.. గట్టి గుణపాఠం తప్పదు' అని గట్టి హెచ్చరికలు చేశారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం. భారత రైలు నెట్‌వర్క్ ఆధునికీకరిస్తున్నాం. వేగం, పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు అంటూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునర్నిర్మించిన దేశ్‌నోక్ స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే బికనేర్-ముంబయి ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే దేశ్‌నోక్‌లోని కర్ణిమాత ఆలయంలో పూజలు చేశారు. ఇక అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి వర్చువల్‌గా మోదీ ప్రారంభించారు. కొత్త స్టేషన్లను జాతికి అంకితమిచ్చారు. ఇందులో తెలంగాణలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఏపీలోని సూళ్లూరుపేట అమృత్ భారత్ స్టేషన్‌ను కూడా ప్రారంభించారు.యూపీలో 19, గుజరాత్‌లో 18, మహారాష్ట్రలో 15, రాజస్థాన్‌లో 8 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ పాల్గొన్నారు. అంతకుముందు బికనీర్‌లోని కర్ణిమాత ఆలయాన్ని ఆయన సందర్శించారు. అమ్మవారికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలను ఆలయ పూజారులు.. ప్రధాని మోదీకి అందజేశారు. అనంతరం బికనీర్ ఎయిర్ బేస్‌ను మోదీ సందర్శించారు. మరోవైపు బికనీర్ సమీపంలో పాలనా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారిగా ప్రధాని మోదీ రాజస్థాన్‌లో పర్యటించారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకు ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బికనీర్ ఎయిర్ బేస్‌ను సందర్శించడం గమనార్హం.

# కేసీఆర్‌కు కవిత సంచలన లేఖ

(మొదటి పేజీ తరువాయి)
పెట్టుకుంటారేమో అనే చర్చ మొదలైందన్నారు కవిత. తాను సఫర్ అయ్యాను కదా.. బహుశా అందుకని కావొచ్చు అని కవిత తన లేఖలో పేర్కొన్నారు. బీజేపీని ఇంకొంచెం టార్గెట్ చేయాల్సిందని కవిత తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు.
కాంగ్రెస్‌పై గ్రాస్‌రూట్స్‌లో నమ్మకం పోయిందన్న కవిత.. బీజేపీ ఆల్టర్‌నేటివ్ అనే ఆలోచనను మన కేడర్ చెబుతోందన్నారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పోటీ చేయకుండా.. బీజేపీకి హెల్ప్ చేశామనే మెసేజ్ కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లింది. కేసీఆర్ యాక్సెస్ దొరకడం లేదని, సెలెక్టివ్ యాక్సెస్ అని జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్యే స్థాయి నేతలు బాధపడుతున్నారు. అందరికి అందుబాటులో ఉండేలా ప్రయత్నించండి. వరంగల్ సభలో ఉద్యమ నేతలకు సరైన ప్రాధాన్యం దక్కలేదు. 2001 నుంచి మీతో ఉన్నవారికి మాట్లాడే అవకాశం ఇస్తే బావుండేది. పాత ఇన్‌చార్జ్‌లకే బాధ్యతలు ఇవ్వడం కూడా కేడర్‌కు నచ్చలేదు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నవారికి.. నేరుగా పార్టీ ఆఫీసు నుంచే బీ ఫామ్స్ ఇవ్వాలి. వరంగల్ సభలో ఉర్దూలో మాట్లాడలేదు, వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం అంశాన్ని విస్మరించారు.' అని కవిత తన లేఖలో సంచలన అంశాలను ప్రస్తావించారు.
వాస్తవానికి కవిత అమెరికాకు వెళ్లడానికి ముందే కేసీఆర్‌కు లేఖ రాసినట్లు కాంగ్రెస్ నేత సామ రామ్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఈ అంశాన్ని హైలెట్ చేశారు. ఇప్పుడు ఆ లేఖ వ్యవహారం నిజమని తేలింది.

## గ్రామీణులతో పవన్ కల్యాణ్

# మాటా మంతి

అమరావతి,**మే 22 రిపబ్లిక్ న్యూస్:-**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకునేందుకు ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తన సినీ నేపథ్యానికి తగ్గట్టుగానే, వెండితెరను వేదికగా చేసుకుని ఆయన ప్రజలతో సంభాషించడం విశేషం. ఈ రకమైన కార్యక్రమం దేశంలోనే మొదటిదని చెబుతున్నారు
.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం నాడు అమరావతిలోని మంగళగిరిలో ఉన్న తన అధికారిక నివాసం నుంచి శ్రీకాకుళం జిల్లా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. 'మన ఊరు-మాట మంతి' పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా టెక్కలిలోని ఒక సినిమా థియేటర్‌లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. టెక్కలి మండలం రావివలస గ్రామానికి చెందిన ప్రజలు థియేటర్‌లో కూర్చుని తమ సమస్యలను పవన్ కళ్యాణ్‌కు నేరుగా వివరించారు.ఈ సందర్భంగా, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి గురించి పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. గ్రామస్థులు లేవనెత్తిన పలు సమస్యలను సావధానంగా విన్న ఆయన, వాటి తక్షణ పరిష్కారానికి అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సంగతి తెలిసిందే.

# ఈడీ అన్ని హద్దులూ మీరుతోంది.

(మొదటి పేజీ తరువాయి)
కేసు విచారణను వెకేషన్ తర్వాత చేపడతామని పేర్కొంది.మద్యం రవాణా, బార్ లైసెన్సుల మంజూరు, బాటిల్ తయారీ సంస్థలు మరియు డిస్టిలరీలతో కుమ్మక్కై నిధుల దుర్వినియోగం ద్వారా లెక్కల్లో చూపని నగదును ఆర్జించారన్న ఆరోపణలపై ఈడీ మార్చిలోనూ, గత వారంలోనూ తమిళనాడులోని ప్రభుత్వ మద్యం దుకాణాలపై దాడులు నిర్వహించింది. ఈ దాడుల సమయంలో అనేక మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, వాటిలోని డేటాను క్లోన్ చేశారని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం, "మీరు వ్యక్తులపై కేసులు నమోదు చేయవచ్చు... కానీ కార్పొరేషన్లపైన ఎలా చేస్తారు? మీ ఈడీ అన్ని హద్దులూ మీరుతోంది!" అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించింది. ఈడీ చర్యలకు అనుమతిస్తూ మద్రాస్ హైకోర్టు ఏప్రిల్ 23న ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ డీఎంకే నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం, రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ (టాస్మాక్) సుప్రీంకోర్టును ఆశ్రయించాయి.సుప్రీంకోర్టు తాజా ఆదేశాలను డీఎంకే స్వాగతించింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలకు ఇది గట్టి దెబ్బ అని డీఎంకే నేత ఆర్ఎస్ భారతి వ్యాఖ్యానించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలు, పార్టీలను లక్ష్యంగా చేసుకునేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ ఆరోపణలు, దర్యాప్తులు రాజకీయంగా మరింత వేడిని రాజేస్తున్నాయి.

# నిర్దోషిత్వం నిరూపించుకోండి

అమరావతి,**మే 22 రిపబ్లిక్ న్యూస్:-**
వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మద్యం కేసులో తాను నిర్దోషినని చెబుతున్న జగన్, తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి గారిలా 'తప్పుంటే ఉరితీయండి' అని ధైర్యంగా ఎందుకు ప్రకటించడం లేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఏ విచారణకైనా సిద్ధమని చెప్పలేని పరిస్థితిలోనే జగన్ ఉన్నారని షర్మిల ఆరోపించారు.
రాష్ట్రంలో మద్యం విధానానికి సంబంధించి వస్తున్న ఆరోపణలపై వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ, తాను ఏ తప్పూ చేయలేదని అంటున్నారని షర్మిల గుర్తుచేశారు. "మీరు నిజంగా నిర్దోషి అయితే, మీ తండ్రి రాజశేఖరరెడ్డి గారిలా 'నా తప్పుంటే నన్ను ఉరితీయండి' అని ఎందుకు చెప్పలేకపోతున్నారు? ఏ విచారణకైనా సిద్ధమని, సీబీఐతోనా లేక సిట్టింగ్ జడ్జితోనా దర్యాప్తు చేయించుకోమని మీరు ఎందుకు ధైర్యంగా చెప్పడం లేదు?" అని షర్మిల నిలదీశారు. అసెంబ్లీ వేదికగా రికార్డుల్లో ఈ విషయాన్ని చెప్పాలని, అలా చెప్పలేకపోవడమే ఆయన తప్పుచేశారనడానికి నిదర్శనమని ప్రజలు భావిస్తున్నారని ఆమె అన్నారు. పోలీసుల గురించి జగన్ చేసిన వ్యాఖ్యలను కూడా షర్మిల తీవ్రంగా ఖండించారు. "గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, పోలీసుల బట్టలు ఊడదీస్తాం, తరిమి తరిమి కొడతాం, విదేశాలకు వెళ్లినా వదిలిపెట్టం వంటి మాటలు మాట్లాడటం తగదు" అని షర్మిల పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో పోలీసు వ్యవస్థను జగన్ ఎలా వాడుకున్నారో, ముఖ్యంగా రఘురామ వంటి వారి విషయంలో ఎలా ప్రవర్తించారో ప్రజలు మర్చిపోలేదని ఆమె వ్యాఖ్యానించారు. అలాంటిది ఇప్పుడు పోలీసుల గురించి తక్కువ చేసి మాట్లాడటం సరికాదని హితవు పలికారు.అసెంబ్లీ సమావేశాలకు జగన్ ఎందుకు హాజరు కావడం లేదని షర్మిల ప్రశ్నించారు. కనీసం మీడియా సమావేశంలోనైనా, మద్యం అమ్మకాలను కేవలం నగదు రూపంలోనే ఎందుకు చేశారనే దానికి ప్రజలు సమాధానం ఆశిస్తున్నారని, ఆ విషయం చెప్పకుండా దాటవేస్తున్నారని విమర్శించారు. తన చుట్టూ ఉన్నవారంతా మంచివారని, మచ్చలేని వారని చెప్పడం, సీబీఐ చేత దోషిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాశ్ రెడ్డి వంటి వారిని 'అమూల్ బేబీ', 'చిన్నవాడు', 'ఏమీ తెలియదు' అంటూ పక్కన పెట్టుకుని తిరగడాన్ని షర్మిల తప్పుబట్టారు. "అలాంటి వారికి మీరు ఇచ్చే సర్టిఫికెట్లు ఎవరికి కావాలి? నిజంగా నిర్దోషి అయితే, వ్యవస్థలో నిరూపించుకోవడానికి మార్గాలున్నాయి, కానీ మీరు ఆ పని చేయడం లేదు" అని షర్మిల అన్నారు. ఈ వైఖరే జగన్ దోషి అనే భావనను ప్రజల్లో కలిగిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు.

# తెలుగు రాష్ట్రాలకు నీటి విడుదల




న్యూఢిల్లీ**మే 22 రిపబ్లిక్ న్యూస్:-**
వేసవి దృష్ట్యా పెరుగుతున్న నీటి అవసరాలను పరిగణలోకి తీసుకుని, తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కృష్ణా జలాలను విడుదల చేయడానికి కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) నిర్ణయం తీసుకుంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.వేసవి తాగునీటి అవసరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు 4 టీఎంసీలు, తెలంగాణ రాష్ట్రానికి 10.26 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు కేఆర్ఎంబీ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నీటి వినియోగానికి సంబంధించి ప్రాజెక్టులలో నీటిమట్టాలపై కూడా బోర్డు స్పష్టతనిచ్చింది. శ్రీశైలం జలాశయంలో 800 అడుగుల వరకు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 505 అడుగుల వరకు నీటిని వాడుకోవడానికి అనుమతించింది.ఆంధ్రప్రదేశ్ అవసరాల కోసం నాగార్జున సాగర్ కుడి కాల్వ ద్వారా రోజుకు 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కేఆర్ఎంబీ తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ నీటి విడుదలతో వేసవిలో తాగునీటి సమస్య కొంతమేర తీరుతుందని భావిస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీటి నిల్వ విషయంలో కూడా బోర్డు కీలకమైన సూచన చేసింది. జులై నెలాఖరు వరకు శ్రీశైలం జలాశయంలో కనీసం 800 అడుగుల నీటిమట్టాన్ని కొనసాగించాలని తమ ఉత్తర్వుల్లో స్పష్టంగా తెలిపింది. ఈ నిర్ణయాలు తక్షణమే అమల్లోకి వస్తాయని బోర్డు వర్గాలు వెల్లడించాయి.

# ఢిల్లీకి వెళ్లిన సిఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)
సాయంత్రం 4 గంటలకు కేంద్ర హోం మంత్రి అధ్యక్షతన కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై సమీక్షకు హాజరుకానున్నారు. రాత్రి 9గంటలకు చంద్రబాబును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కలవనున్నారు. 24వ తేదీన భారత్ మండపంలో జరిగే నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశానికి సీఎం చంద్రబాబు, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హాజరుకానున్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

## -నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు



**కర్నూలు ప్రతినిధి మే 22(రిపబ్లిక్ న్యూస్)** ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన నగరపాలక కార్యాలయంలోని ప్రజా ఫిర్యాదుల స్వీకరణ విభాగాన్ని అకస్మిక తనిఖీ చేశారు. సంబంధిత విభాగ అధికారి అందుబాటులో లేకపోవడం, దస్త్రాలు సక్రమంగా లేకపోవడంపై మేనేజర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. నగరంలో నగరపాలకకు సంబంధించి ఎన్నో సమస్యలు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ విభాగానికి వస్తాయని, కాబట్టి ఇక్కడ పనిచేసే సిబ్బంది ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరాదన్నారు. వచ్చిన విన్నపాలను తక్షణమే సంబంధిత అధికారులకు పంపించి, ఎప్పటికప్పుడు సమస్య పరిష్కార స్థితిని కనుగొని ఫిర్యాదుదారుడికి తెలియజేయాలని సూచించారు. పని వేళల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాల్సిందేనని, దస్త్రాలను సక్రమంగా నిర్వహించాలని మేనేజర్ ఆదేశించారు. నగర ప్రజలు తమ కాలనీల్లో చిన్నపాటి సమస్యల పరిష్కారం కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 7422992299 కి కాల్ లేదా వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, అలాగే పురమిత్ర యాప్‌లో సైతం ప్రజలు తమ సమస్యలను తెలుపవచ్చని మేనేజర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సరస్వతి, నాగమణి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**హొళగుంద ప్రతినిధి మే 22 (రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాట ప్రకారంగా అవ్వ తాతలకు 3000 నుంచి ఏకంగా 4000 పెంచిన ఘనత మరియు ఉచిత గ్యాస్ సిలిండర్లు రేపటి నెలలో తల్లికి వందనం మరియు అన్నదాత సుఖీభవ కింద రైతులకు పథకాలు అందించడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా పనిచేస్తుంది మరియు గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు మరి మా ప్రభుత్వం వచ్చిన వెంటనే పేదలకు దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డ్ మరియు ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు పట్టాలు సచివాలయంలో ఆన్లైన్ ఎక్కించుకోవాలని కోరుతున్నారు కొంతమంది వైసీపీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి రేషన్ కార్డు ఇల్లు పట్టాలు మేము చేపిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసింది ఎవ్వరికి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదు ఎవరైనా సరే ఇలాంటి పని చేస్తే కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహారం చేస్తే వాళ్లపై తగిన చర్యలు ఉంటాయని చెబుతున్న కూటమి నాయకులు ఎస్ ,పంపాపతి, కె, జాకీర్ బి ,అబ్దుల్ సుభాన్, ఎర్రి స్వామి,ముల్లా మోయిన్, ది, వెంకటేష్, తిప్పన్న, కే, మంజు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై

## అవగాహన కల్పించిన కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్.



**కర్నూలు, ప్రతినిధి మే 22(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె.బాబుప్రసాద్ పర్యవేక్షణలో కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ , తన సిబ్బందితో కలిసి గురువారం కర్నూలు కోత్తపేట దగ్గర ఉన్న ట్రాఫిక్ పోలీసుస్టేషన్ లో 50 మంది ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత నిబంధనల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కు విడియోలు చూయించారు. ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేశారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఆటో డ్రైవర్ లు డ్రైవింగ్ లెసెన్సులు , ఆటోలు నడిపేటప్పుడు ఆటోల రికార్డులు తప్పక కలిగి ఉండాలని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు.

# మహానందిలో అభయాంజనేయుడికి సహస్ర తమలపాకులతో అర్చన

## - ఆంజనేయ స్వామికి సింధూరంతో అర్చన

## - భక్తులకు వడపప్పు, పానకం ప్రసాదం పంపిణీ







**మహానంది, (రిపబ్లిక్ న్యూస్):** హనుమజ్జయంతిని పురస్కరించుకుని మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ అభయాంజనేయస్వామి వారికి ఆలయ ఈఓ ఎన్.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, ఆలయ ఉప ప్రధాన అర్చకులు మూలస్థానం శంకరయ్య శర్మ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక అభిషేకం, సింధూరంతో అర్చన, సహస్ర తమలపాకులతో అలంకార అర్చనలు వైభవంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా చేసిన పూజల అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు వడపప్పు, పానకం ప్రసాదంగా పంపిణీ చేశారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమంలో ఆలయ ఏఈవో ఎర్రమల మధు, సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ రక్షణ చట్టాన్ని త్వరలో నే అమలు చేస్తాం

## ...కూటమి ప్రభుత్వం బీసీ ల అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు కేటాయించింది

## .పార్టీ కోసం నాయకులు , కార్యకర్తలు కలసి కట్టుగా పని చేయాలి ... జిల్లా మిని మహానాడు లో ఎం.పి బస్తిపాటి నాగరాజు





**కర్నూలు ప్రతినిధి మే 22 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన బీసీ రక్షణ చట్టాన్ని త్వరలోనే అమలు చేస్తామని కర్నూలు ఎం.పీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. నగర శివారులోని కమ్మ సంఘం కల్యాణ మండపంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డి ఆధ్వర్యలో నిర్వహించిన జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎం. పి నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం బీసి లను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆరోపించరు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కులాల అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులను కేటాయించిందన్నారు.. ఎన్నికల్లో సైతం బీసీ లకు అధిక సీట్లు ఇచ్చింది టిడిపినేనన్నారు.. త్వరలోనే బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని, ఈ చట్టం ద్వారా బీసీ లకు అన్ని విదాలుగా రక్షణ కలుగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆ నాడు ఎన్.టి.ఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని.. బీ సీ, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ వర్గాల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమవుతుందన్నారు..ఇక జిల్లాను ఇరిగేషన్ పరంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్న ఎం.పి , నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం కలసి కట్టుగా పని చేయాలని సూచించారు .. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవి జయ నాగేశ్వర రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్, కేడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి , మాజీ మంత్రి కే ఈ ప్రభాకర్ , ఆలూరు ,మంత్రాలయం టిడిపి నియోజకవర్గాల ఇంచార్జీ లు వీరభద్ర గౌడ్, రాఘవేంద్ర రెడ్డి , వివిధ కార్పొరేషన్ చైర్మన్లు , డైరెక్టర్లు , పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ మానిటరింగ్ కమిటీ సమావేశం

## జిల్లాలో మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించండి -కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు ప్రతినిధి మే 22 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లాలో ఉన్న చిన్ననీటిపారుదల చెరువులకు సంబంధించి మరమ్మత్తులు, తదితర పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వాటర్ బాడీస్ కు సంబంధించిన రిపేర్, రెనొనోవేషన్, రెస్టోరేషన్ (ఆర్ ఆర్ ఆర్) స్కీం జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్ఆర్ఆర్ స్కీం కింద చిన్న నీటి పారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు.. ఆర్ఆర్ఆర్ స్కీం ద్వారా కేంద్రం నుండి 60 శాతం, రాష్ట్రం నుండి 40 శాతం నిధులతో ఈ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.. ఇందుకు సంబంధించి జిల్లాలో ఉన్న చిన్న నీటి పారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు తగిన అంచనాలను రూపొందించాలని కలెక్టర్ జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు.సమావేశంలో జలవనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి, ఎమ్ఐ వర్క్స్ డివిజన్ ఈఈ శ్రీనివాసులు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ విజయవంతంగా నిర్వహించాలి

## ప్రతి రోజు యోగా కు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, ప్రతినిధి మే 22 (రిపబ్లిక్ న్యూస్)** జూన్ 21 వ తేది వరకు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ నుండి యోగాంధ్ర క్యాంపెయిన్ అంశం పై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 22 నుండి జూన్ 21 వ తేది వరకు యోగాంధ్ర కార్యక్రమం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా ప్రతి రోజు యోగా కి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ 22 వరకు ప్రతి రోజు ఒక జిల్లాలో ఒక థీమ్ తో స్టేట్ ఈవెంట్ యోగా సెషన్ ను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు.. అందులో భాగంగా జూన్ 17 వ తేదీన కర్నూలు జిల్లాలో 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.అదే విధంగా జూన్ 8వ తేదీన కర్నూలు, ఆదోని, పత్తికొండ డివిజన్ లలోని 3 ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు..జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రతి కేటగిరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు.యోగాకి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ముమ్మరంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్నారు..స్వయం సహాయక సంఘాలు , విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు, రైతులు అందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు.. రిజిస్ట్రేషన్ అయిన వారందరూ జూన్ 21 వ తేదీన యోగాలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.ట్రైనింగ్ లో భాగంగా ప్రతి గ్రామానికి ఒక ట్రైనర్ ఉండాలన్నారు. 500 వరకు గ్రామాలు ఉన్నాయని 500 మంది ట్రైనర్ లను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మే 24, 25 తేదీలలో మాస్టర్ ట్రైనర్లకి జిల్లాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.. మే 27 నుండి 31 వరకు మండల స్థాయిలో ట్రైనర్లకు శిక్షణ మే జరుగుతుందన్నారు.. గ్రామ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జూన్ 3 వ తేది నుండి 18 వ తేది 3 ఫేజ్ లలో జరుగుతాయన్నారు.. శిక్షణ కార్యక్రమాలను డిఈవో, డిఎస్డివోలు నిర్వహిస్తారన్నారు%ఔ% మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఎంపిడిఓ, మండల టీం లు నిర్వహిస్తారన్నారు%ఔ% గ్రామ స్థాయిలో విలేజ్ టీం లు నిర్వహిస్తారన్నారు.. జూన్ 21వ తేది జాతీయ యోగ దినోత్సవం లో ప్రజలు ఎక్కువ మంది పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు అనువైన వేదికను గుర్తించాలన్నారు.కర్నూలు నగరం లో ప్రతి రోజూ యోగా నిర్వహించేందుకు ఒక రోడ్డు ను గుర్తించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ నెల రోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ ను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్సో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ పాములపాడు మోడల్ స్కూల్ విద్యార్థులు మల్లన్న, జాల.యశస్విని లకు

# "షైనింగ్ స్టార్స్ అవార్డు"లు ఇవ్వడం గర్వకారణం

## :-నాగ రవీంద్ర (ప్రిన్సిపాల్)



**పాములపాడు మే 22 రిపబ్లిక్ న్యూస్:-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 10వ తరగతి టాపర్లను సత్కరించడానికి "షైనింగ్ స్టార్స్" అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ఐటీ %డ% మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ ఉండవల్లిలోని, తన నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్యున్నత మార్కులు సాధించిన 47 మంది విద్యార్థులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు "షైనింగ్ స్టార్స్" అవార్డులతో సత్కరించారు.తదుపరి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయం ప్రభుత్వ పాఠశాలల బలాన్ని చూపిస్తుందని అంటూ, అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థకు "బ్రాండ్ అంబాసిడర్లు" అని కొనియాడారు. ఈ విషయంపై పాములపాడు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్- నాగ రవీంద్ర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సైనింగ్ స్టార్స్ అవార్డులు పొందిన విద్యార్థుల్లో 593 మార్కులు సాధించిన మల్లన్న, 591 మార్కులు సాధించిన జాల.యశస్విని ఇద్దరూ మన పాఠశాల విద్యార్థులు కావడం హర్షనించదగ్గ విషయమని, మంచి మార్కుల కోసం కష్టపడి చదివిన విద్యార్థులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను, వారి ప్రతిభకై అనునిత్యం కృషిచేసిన తమ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. మన ఆదర్శ పాఠశాలలో పదో.తరగతికి రాబోయే విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు జాల.రామ్మోహన్, పాములపాడు మోడల్ స్కూల్ పిఇటి కే.సాయి కృష్ణ, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## మళ్లీ నిత్యవసర సరుకుల పంపిణీ రేషన్ డీలర్లకు ఇవ్వడంతో

### ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి, మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లకు

# పాలాభిషేకం చేసిన పాములపాడు మండల రేషన్ డీలర్లు

### హర్షం వ్యక్తం చేస్తూ తహసిల్దార్ జి.సుభద్రమ్మకు, సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేసిన రేషన్ డీలర్లు

**పాములపాడు మే 22 రిపబ్లిక్ న్యూస్:-** (ఎం డి యు వ్యవస్థ)ఇంటింటి రేషన్ వాహనాలను రద్దు చేసి, మళ్లీ (రేషన్)చౌకధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై పాములపాడు మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు నాగభూషణరావు, కార్యదర్శి- ఎస్.టి.హుస్సేన్, మండలంలోని డీలర్లు అందరూ తహసిల్దార్ జి.సుభద్రమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసి, హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాములపాడు తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి- పవన్ కళ్యాణ్, మంత్రి నాదెళ్ల మనోహర్, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర.శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ల ఫోటోలకు పాలాభిషేకం చేశారు.అనంతరం తహసిల్దార్- జి.సుభద్రమ్మ కు, కార్యాలయ సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. స్వీట్లు



ఒకరికి ఒకరు తినిపించుకొని రేషన్ డీలర్లు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు నాగభూషణం రావు, కార్యదర్శి ఎస్పి.హుసేన్ లు మాట్లాడుతూ 'గత ప్రభుత్వం డోర్ డెలివరీ పేరుతో అనాలోచితంగా తెచ్చిన రేషన్ వాహనాల వల్ల ఆర్థిక భారంతోపాటు అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి అన్నారు. ఇప్పుడు వాటిని రద్దు చేసి తిరిగి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సరుకుల పంపిణీ చేయాలనే నిర్ణయంతో . డీలర్ల వ్యవస్థపై సీఎం నమ్మకం ఉంచారంటూ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం ప్రజా పంపిణీ సక్రమంగా చేయాలని చేపట్టడం మైనది ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు నాగభూషణరావు, వైస్ ప్రెసిడెంట్ జి.నాగేశ్వర్ రెడ్డి, సెక్రటరీ ఎం.వి. సుధాకర్, సహాయ కార్యదర్శి- ఎస్.టీ.హుస్సేన్, శేఖర్, గోపాల్ రెడ్డి,సునీల్, ఉస్మాన్ అలీ, నరసింహులు, బి. వెంకటసుబ్బయ్య,బుడ్డన్న, జనార్ధన్,విజయ, హైమావతి, పద్మావతి, కదిరన్న, సంజన్న, మాణిక్యరావు,తదితరులుపాల్గొన్నారు.

## మాన్యం భూములకు బహిరంగ కౌలు వేలం



ఆలయ భూముల వేలం పాటల దృశ్యం

**బండి ఆత్మకూరు, మే 22, (రిపబ్లిక్ న్యూస్):** మండల పరిధిలోని భోజనం గ్రామంలో వెలసిన ముక్తేశ్వర స్వామి ఆలయానికి చెందిన మాన్యం భూములకు ఆలయ అధికారులు గురువారం బహిరంగ కౌలు వేలం నిర్వహించారు. ఆలయ ఈవో నాగప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలంపాటలకు ఆత్మకూరు గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణ అధికారి కార్తీక్ పర్యవేక్షణ అధికారిగా హాజరయ్యారు. 40 ఎకరాల మాన్యం భూములకు వేలాలు నిర్వహించగా కేవలం 13 ఎకరాలు మాత్రమే రూ 2.80 లక్షలకురైతులు కౌలుకు దక్కించుకున్నారు. మిగిలిన భూములపై రైతులు ఆసక్తి చూపకపోవడంతో 27 ఎకరాల వేలాలు వాయిదా వేస్తున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. మరోసారి నిర్వహిస్తామని ఈవో తెలిపారు. వేలం పాటలు ఎస్సై జగన్మోహన్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా చర్యల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు బొల్లవరం మల్లేశ్వర రెడ్డి, మార్తల మనోహర్ రెడ్డి, గ్రామ ప్రజలతో పాటు ఆలయ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ భక్తురాలును

### భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాన్ని కాపాడుకుందాం.

### యుద్ధ ధర్మాన్ని పాటించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ



**నంద్యాల, మే 22 ,రిపబ్లిక్ న్యూస్ ::** తాను శ్రీ హనుమాన్ భక్తురాలునని, భారత దేశ సంస్కృతి, సాంప్రదాయం కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడుపై ఉందని, ఇటీవల భారత సైన్యం తీవ్రవాదులపై చేసిన యుద్ధం న్యాయ బద్దంగా ఉందని, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యుద్ధధర్మాన్ని పాటించారని, పాకిస్తాన్ ప్రజలకు హాని తలపెట్టకుండా, మన పై దాడిచేసి అమాయక పర్యాటకులను చంపిన ఉగ్రవాదులుల శిబిరాలు, ఉగ్రవాదులను మాత్రమే భారత సైన్యం హతమార్చిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి వివేకానంద సర్కిల్ వరకు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ల ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శ్రీ హనుమాన్ శోభా యాత్ర వేలాది మంది హిందూవులతో వేడుకగా సాగింది. శ్రీ హనుమాన్ శోభయాత్రతో నంద్యాల నాగులకుంట రోడ్డు కాషాయ మయం అయింది. టెక్కె మార్కెట్ యార్డు ఆవరణలో శ్రీ హనుమంతుడి విగ్రహనికి విశేష పూజలు చేసి యాత్ర ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ తానుశ్రీ ఆంజనేయ స్వామి భక్తురాలునని, నేను ప్రజా ప్రతినిధి అయినా నా ధర్మాన్ని నేను పాటిస్థానన్నారు. పుణ్య భూమి నాదేశం అని, భారతీయుడుగా పుట్టడం ఎన్నో జన్మల పుణ్య ఫలం అని, శ్రీరామచంద్రమూర్తి ఆదేశాలతో శ్రీ వీరాంజనేయుడు శ్రీ లంకలోకి లంకా దహనం చేశారని విన్నాం, ఇప్పుడు కళ్ళారా చూస్తున్నాం, కారణజన్ముడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. భారతీయులు ఏనాడు యుద్ధం కోరుకోరని, ప్రపంచశాంతినే



కోరుకుంటారన్నారు. మన మహిళల సింధూరం తుడిచిన ఉగ్రవాదులకు మన మహిళా సైనికుల ద్వారానే తగిన బుద్ధి చెప్పడం జరిగిందని, అది భారతీయుల సత్తా, యుద్ధ ధర్మం అని ఆమె వివరించారు. నంద్యాల జిల్లా ప్రజల పై శ్రీ వీరాంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని, సకల దేవతలు మా జిల్లా ప్రజల ను చల్లగా ఉండేలా దీవించాలని ప్రార్ధన చేస్తున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ ఉత్తర భారత అధ్యక్షులు ధనికెళ్ళ సత్య రవి, దక్షిణ భారత వి హెచ్ పి అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, వై ఎన్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, సీనియర్ న్యాయవాదులు వెదుర్ల రామచంద్ర రావు, తాతిరెడ్డి తులసి రెడ్డి, స్వామి శివ యోగేంద్ర సరస్వతి, శ్యాం సుందర్ లాల్, శ్రీనివాస్, మారుతీ కుమార్, తదితర హిందూ సంస్థల ప్రతినిధులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## ఎర్రగూడూరులో అంగరంగ వైభవంగా

# సంజీవ ఆంజనేయ జయంతి.





**పాములపాడు మే 22 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు తెలుగు గంగ ఒడ్డున ఉన్న దేవాలయంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంజీవ ఆంజనేయ 3వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయ జయంతి సందర్భంగా వచ్చిన వారందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గడిగరేవుల చెక్క భజన బృందం మాస్టర్ వెంకటేశ్వర్లు వారిచే వీధుల వెంట భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని నిరసన



ఎంపీడీవో దస్తగిరి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**బండి ఆత్మకూరు, మే 22, (రిపబ్లిక్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని పారిశుద్ధ్య కార్మికులతో కలిసి సిఐటియు నాయకులు నిరసన చేపట్టారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిఐటియు నాయకులు రత్నమయ్య, రాజు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డేవిడ్ లు ఎంపీడీవో దస్తగిరికి వినతి పత్రం అందజేశారు. ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించి పారిశుద్ధ్య కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఆరు నెలలుగా వేతనాలు అందక కుటుంబాలు జరగక ఆర్థిక ఇబ్బందులతో వారు సతమాతమవుతున్నారని వాపోయారు. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచి వారి కుటుంబాల్లో వెలుగుల నింపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

**బస్టాండ్ లో ప్రయాణీకులకు తాగునీటి వసతి ఏర్పాటు చేయాలి**

**రెండు ప్లాట్ ఫామ్ లకు ఒక మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయండి**

**టాయిలెట్ లను శుభ్రంగా ఉంచాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, ప్రతినిధి మే 22:(రిపబ్లిక్ న్యూస్)** బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ను ఆదేశించారు..

గురువారం సాయంకాలం స్థానిక ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలను, పార్కింగ్ ను, హెూటల్ లను కలెక్టర్ పరిశీలించారు..

ఈ సందర్భంగా కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఎంట్రన్స్ వద్ద ఉన్న హెూటల్ కి వచ్చినవారు వాహనాలను ఎలా పడితే అలా పార్కింగ్ చేయకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు..

బస్టాండ్ పరిసరాలలో పరిశుభ్రత లేదని, పారిశుధ్యం మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్టేషన్ మేనేజర్ ను ఆదేశించారు.. బస్టాండ్ లో ఉన్నటువంటి ప్లాట్ఫామ్ లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న ప్రయాణికురాలుతో మాట్లాడుతూ మీరు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించగా?? నంద్యాల కి వెళ్లాలని సమాధానం ఇస్తూ తనకి నంద్యాల వెళ్లే బస్సు ఏ ప్లాట్ ఫామ్ లో ఉంటుందని తెలియదని కలెక్టర్ కి వివరించారు.. చదువురాని ప్రయాణికుల కొరకు వారు వెళ్లాల్సిన బస్సు ఏ ప్లాట్ ఫామ్ లో ఉందని తెలియజేసే విధంగా ఒక మార్గదర్శకుని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టిసి ఆర్ఎం ను ఆదేశించారు.. అదే విధంగా సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.. బస్టాండ్ లో ఉన్న డ్రింకింగ్ వాటర్ మరియు కూల్ డ్రింక్ షాపులను సందర్శిస్తూ వాటర్ బాటిల్ పేరు కిన్లి కాకుండా కిన్స్ లీ ఉందని, వాటికి ఐఎస్ఐ మార్క్ ఉందా ? లేదా?? అనే విషయాలను వెరిఫై చేయాలని, ఒరిజినల్ లేదా డూప్లికేటా అని పరిశీలించాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీవో , అర్బన్ తహసిల్దార్ లను ఆదేశించారు. ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నోట్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ కు ఇవ్వాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు..

%ళి%బస్టాండ్లో ఉన్న టాయిలెట్ లను పరిశీలిస్తూ, పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు ఫినాథ్తలిన్ బాల్స్ ఉంచాలని, అదే విధంగా ఇండియన్, వెస్టర్న్ కమోడ్ లు కొత్తవి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.. ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా కర్నూల్ మున్సిపల్ కమిషనర్ ద్వారా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు..

ప్రయాణికులకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా రెండు ప్లాట్ ఫామ్ లకు కలిపి ఒక మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు...

బస్టాండ్ లో ఉన్న ఉచిత మినరల్ వాటర్ ఛాంబర్ ను పరిశీలిస్తూ ఈ విధంగా అపరిశుభ్రతగా ఉంటే ఏ ప్రయాణికుడూ నీళ్లు తాగరని, కనీసం ట్యాప్ లు కూడా సరిగ్గా లేవని, వీటిని సరైన రీతిలో మైంటైన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను, ఈఈ ని ఆదేశించారు..






బస్టాండ్ ప్లాట్ ఫామ్ లో పైకప్పు పెచ్చులు ఊడడం గమనించిన కలెక్టర్ వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఈఈ ని ఆదేశించారు..

# సీనియర్ చీఫ్ జర్నలిస్ట్ కి అరుదైన గౌరవం

### బయోడైవర్సిటీ గ్రీన్ జర్నలిస్ట్ అవార్డు

### ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు ప్రధానం




**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 22:** ఈటీవీ సీనియర్ చీఫ్ జర్నలిస్ట్ ఆర్.లక్ష్మీ ప్రసాద్ కు అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం బయోడైవర్సిటీ గ్రీన్ జర్నలిస్ట్ అవార్డును ప్రధానం చేసింది. గురువారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. వ్యవసాయం, జీవవైవిధ్యం సంబంధించి లోతైన విశ్లేషణలతో ఈటీవీ కి అనేక కథనాలు ఇచ్చిన ఆర్ లక్ష్మీ ప్రసాద్ కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈ అరుదైన గౌరవం లభించింది.

## హనుమజ్జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

### -స్వామి కృపాకటాక్ష్యాలు ప్రజలపై ఉండాలని ఆకాంక్ష





**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం, మే 22 :** నగరంలో జరిగిన హనుమజ్జయంతి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు పాల్గొన్నారు. గురువారం నగరంలోని 2వ రోడ్డు, కోర్టు రోడ్డులలో గల అభయాంజనేయ స్వామి దేవాలయాలకు వెళ్లారు. ఆలయ నిర్వాహకులు, పండితులు ఎమ్మెల్యే దంపతులకు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి నగర ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలపై ఆంజనేయస్వామి కృపా కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు.

# మధుమేహంతో కంటి సమస్యలు



**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 22,( రిపబ్లిక్ న్యూస్ )** మధుమేహం వ్యాధిగ్రస్తులకు కంటి చూపు తగ్గే అవకాశం ఉన్నందున ఏడాదికోసారైనా వైద్యులను సంప్రదించాలని పీఎంపీ వైద్యులు కుమార్ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కంటిలోని కటకం పారదర్శకత కోల్పోయి క్యాటరాక్ట్ రావడం, కంటిపై ఒత్తిడి పెరిగి ప్రధాన నాడికి రక్తప్రసరణ లేదా గ్లూకోమా వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. మందుల ద్వారా లేదా శస్త్ర చికిత్సల ద్వారా వాటిని నయం చేయవచ్చని అన్నారు. రెటినోపతి వలన ఎటువంటి లక్షణాలు లేకుండా ఆకస్మాత్తుగా కంటిచూపు కోల్పోయే అవకాశం ఉందని కుమార్ యాదవ్ తెలిపారు. వాకర్స్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ దాసరి శ్రీధర్, సభ్యులు సూర్యనారాయణ ,ఎం. సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు తదితర వాకర్స్ పాల్గొన్నారు.

## నిత్యం యోగాసనాలు వేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలి.

### డిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ బి దేవి





**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 22 :**వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ నిత్యం యోగాసనాలు వేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ బి దేవి తెలిపారు. గురువారం ఉదయం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ వివేకానంద యోగా సెంటర్లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు.యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా డిఎంహెచ్ ఓ డా. ఈ బి దేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ మాట్లాడుతూ వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ నిత్యం యోగాసనాలు వేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు.ఇందులో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 వరకు నెలరోజుల పాటు క్యాంపెయిన్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగా కార్యక్రమాల్లో పాల్గొనేవారందరు యోగయాప్ లో పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో యోగా గురువు వై.ఆంజనేయులు పాల్గొన్నారు.అనంతరం ఆసనాల ప్రాముఖ్యత వివరిస్తూ యోగ ఆసనాలు వేయించారు. వివేకానంద యోగ ఆర్ట్స్ కాలేజీ సెంటర్ లో ప్రతిరోజు ఉచిత యోగా శిక్షణ ఇస్తున్నట్లు ఆంజనేయులు తెలిపారు. ఆసక్తిగలవారు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐపిఆర్ఓ పి.గురుస్వామి శెట్టి, ఆయుష్ జిల్లా అధికారి డా.రామ్ కుమార్, డి ఆర్ డి ఏ పి డి శైలజ, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. పద్మ శ్రీ,, మెడికల్ సిబ్బంది, యోగ గురువులు దివాకర్, డా. శ్రీనివాసులు , వివేకానంద యోగ ఆర్ట్స్ కాలేజ్ సెంటర్ యోగ సాధకులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు మందికి 14 రోజులు రిమాండ్

**అవుకు మే ,22 రిపబ్లిక్ న్యూస్ :**అవుకులో ఈనెల 15,16 తేదీలో జరిగిన తిరణాల రథోత్సవ వేడుకల్లో స్వల్ప ఘర్షణ జరిగింది ఈ ఘర్షణలో ఏడు మందిని గుర్తించి వారి పై కేసు నమోదు చేసి బనగానపల్లె కోర్టులో హాజరు పరిచారు బనగానపల్లె సివిల్ కోట్టు జడ్జి ప్రతిమ రిమాండ్ విధించినట్లు ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు.ఈ ఏడు మందిని ఆర్లగడ్డ కారాగారానికి తరలించి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై రాజారెడ్డి,సిఐ మంజునాథరెడ్డి వెల్లడించారు ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎవారినైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ హెచ్చరించారు

# ఘనంగా టీడీపీ కాకినాడ జిల్లా మహానాడు

- ఆకట్టుకున్న పలువురి ప్రసంగాలు

- కార్యకర్తలకు ఆర్థిక భరోసా కల్పించాలి

-10 లక్షల కోట్ల అప్పుకి వడ్డీలు కడుతున్నాం

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 22, ( రిపబ్లిక్ న్యూస్ )** టీడీపీ నిర్వహించిన కాకినాడ జిల్లా మహానాడు – 2025 విజయవంతం అయింది. ఈ మహానాడులో పలువురు నాయకులు చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. గురువారం కాకినాడలోని గోదావరి కళాక్షేత్రంలో నిర్వహించిన కాకినాడ జిల్లా టీడీపీ – 2025 మహానాడును ముందుగా టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పహల్గాం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పౌరులకు ఘన నివాళి అర్పించారు. అలాగే టీడీపీ జెండా మోసి అశువులు బాసిన కార్యకర్తలకు, దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు కొంత సేపు మౌనం పాటించారు. మహానాడు కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యేలు జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ), వరుపుల సత్యప్రభ, వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), నిమ్మకాయలు చినరాజప్పలతోపాటు ఇన్చార్జిలు, ప్రముఖులుగా వ్యవహరిస్తున్న వారు ఆయా నియోజవర్గంలలో ఉన్న సమస్యలను లేవనెత్తారు. వారిలో ముఖ్యంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేసిన ప్రసంగం కార్యకర్తలను ఆకట్టుకుంది. రాజకీయం తీర్మానంపై మాట్లాడారు. కార్యకర్తలకు ప్రజలు నుండి దోచుకోకుండా వారికి ఆర్థిక స్థితి కల్పించి ఆదుకోవాలన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో తెలుగుదేశం పరిస్థితి బాగోలేదని పదవులు ఒకే పార్టీకి కట్టబెట్టడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మిత్రధర్మం పాటిస్తూనే టీడీపీ కార్యకర్తలకు నిష్పత్తిగా న్యాయం చేయాలని నెహ్రూ సూచించారు. కాకినాడ జిల్లాలో గతంలో జిల్లాలో 21 మంది ఎమ్మెల్యేలు ఉండేవారని తామంతా సమిష్టి నిర్ణయాలను తీసుకొని రాష్ట్రస్థాయిలో తెలియజేసే వారన్నారు. అందుకు దానికి ప్రతిస్పందన వచ్చి జిల్లా అభివృద్ధికి బాసటగా ఉండేదన్నారు. ప్రస్తుతం ఉన్న కాకినాడ జిల్లాలోని ఏడుగురు ఎమ్మెల్యేల మధ్య సమన్వయం కొరవడిందని జిల్లాపై అభివృద్ధి నిమిత్తం కూర్చొని చర్చించుకున్న సంఘటన లేదన్నారు. కాకినాడలో సెజ్ను 30 ఏళ్లు క్రితం ఏర్పాటు చేశారని అందులో ఎటువంటి పరిశ్రమలు రాకపోవడంతో యువత, నిరుద్యోగులు నిరాశలో ఉన్నారన్నారు. కడపలో నిర్వహించే రాష్ట్ర మహానాడు తర్వాత అయినా తామంతా జిల్లా అభివృద్ధిపై సమీక్షించేందుకు నిర్ణయం తీసుకుంటామన్నారు. గతంలో సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు సమస్య వస్తే తమ అభిప్రాయాలు తెలుసుకొని చర్చించేవారని ఇప్పుడు అవకాశం లేకపోవడం పట్ల జిల్లాలో జిల్లా అభివృద్ధి కుంటుపడిందని చెప్పారు. కార్యకర్తలకు ఆర్థిక భరోసా కల్పించి వారి ఎదుగుదలకు ప్రోత్సహించాలని నెహ్రూ అభిలాషించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను గత సీఎం జగన్ తన అవివేకతనంతో నాశనం చేసి రాష్ట్రాన్ని అధోగది పాలు చేశారన్నారు. 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారన్నారు. వాటికి ప్రజల నుంచి వచ్చిన పన్నులను వడ్డీలుగా చెల్లిస్తున్నామన్నారు. దేశంలో అందరికంటే ఎక్కువగా 32 వేల కోట్లు రూపాయలు పింఛన్లకు ఇస్తున్నామని వచ్చే నెల నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెస్ఎంఇ పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించుతున్నట్లు చెప్పారు. 2047కి దేశంలో మన రాష్ట్రం అభివృద్ధిలోఅగ్రభాగంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళిక రూపొందించారన్నారు. తెలుగుదేశం కార్యకర్తను గౌరవించి వారి ఉన్నతికి ప్రోత్సహించే పార్టీగా అభివర్ణించారు. గత సీఎం జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేశారని ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితిని చంద్రబాబు చక్కబెడుతున్నారని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, నాయకులు చిక్కాల రామచంద్రరావు, ఎస్వీఎస్ఎన్ వర్మ, పిల్లి సత్తిబాబు, వాసిరెడ్డి ఏసుదాసు, కటకంశెట్టి బాబి, మహాసేన రాజేష్, తోట నవీన్, సుర్ల లోవరాజు, తుమ్మల సునీత, వేటుకూరి నాగమణి, వనమాడి మోహన్ వర్మ, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహన్రావు, పెంకే శ్రీనివాస్ బాబా, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎన్టీఆర్తో కలిసి పని చేసిన సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు, నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూలను ఘనంగా సన్మానించారు.

# అన్‌ఎయిడెడ్,ఎయిడెడ్ పాఠశాల అన్నింటిలో 25% సీట్లను

# ప్రతికూల పరిస్థితిలో ఉన్న బాలలకే కేటాయించాలి

**: బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప**



**కుప్పం నియోజకవర్గం 22 మే 2025 (రిపబ్లిక్ న్యూస్ ) :** ప్రైవేట్ , అన్‌ఎయిడెడ్,ఎయిడెడ్ పాఠశాల అన్నింటిలో 25% సీట్లను ప్రతికూల పరిస్థితులు ఉన్న బాలలకు (పేద విద్యార్థులకు) కేటాయించాలని బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్పం శివకుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం పై జరిగిన అవగాహన సదస్సు సందర్భంగా వీరు మాట్లాడుతూ..."పేద నిస్సహాయక వర్గాల బాలలు ప్రైవేట్ పాఠశాలలో చదువుకునేలా ఉచిత నిర్బంధ విద్యకు చట్టం – 2009 తెచ్చినప్పటికీ దాని అమలులో ఉదాసీనత కనిపిస్తుంది. విద్య హక్కు చట్టం ప్రకారం కేటాయించబడే 25% శాతం సీట్లలో సంవత్సరానికి 60 వేల లోపు వార్షిక ఆదాయం ఉండే ఈ.బీ.సీ వర్గాలకు 6% శాతం, అనాధలు నిస్సహాయులకు,5% శాతం, షెడ్యూల్డ్ తెగలకు, 4% శాతం, షెడ్యూల్డ్ కులాలకు, 10% శాతం, సీట్లు కేటాయించాల్సింది. చదువు వ్యాపారం కాదు పరోపకారంతో కూడిన సామాజిక పదవిధానం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్య హక్కుచట్టానికి అనుగుణంగా ఉత్తర్వులు ఇచ్చిన ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యం స్పందించడం లేదు.25% శాతం సీట్లు కేటాయింపును ప్రైవేట్ , ఎయిడెడ్, పాఠశాలలో అమలు చేయకపోతే చట్టం దికజారించినట్టు అవుతుంది 25% సీట్లు కేటాయించడం ద్వారా సామాజికంగా ఆర్థికంగా సవాళ్లను ఎదుర్కొంటున్న బాలులకు విలువైన మానవ వనరులుగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుంది.
సీట్లు కేటాయింపును సవాలు చేస్తూ రాజస్థాన్లోని సొసైటీ ఫర్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ 95/100 రిట్ పిటిషన్ వేసిన సుప్రీంకోర్టు చట్టంలోని సీట్లు కేటాయింపు అంశాన్ని సమర్థిస్తూ తీర్పునిచ్చింది. ప్రతికూల పరిస్థితులను బాలులకు 8వ తరగతి వరకు ఇవ్వాలని,ప్రైవేట్ పాఠశాలలు రెన్యువల్ను నిలిపివేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా అధ్యక్షులు సతీష్ , ఉపాధ్యక్షులు కుమార్ , కుప్పం మండల అధ్యక్షులు వేలు , రాము , కుప్పం బీసీ టౌన్ అధ్యక్షులు మంజు, శాంతిపురం మండల అధ్యక్షులు గణేష్ , ఉపాధ్యక్షులు తిమరాయప్ప , కుప్పం నియోజకవర్గం యూత్ అధ్యక్షులు నందకుమార్ , శాంతిపురం మండల యూత్ అధ్యక్షులు శ్రీనాథ్ బాబు, ఉపాధ్యక్షులు గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు .

# పార్టీ జెండా మోసిన ఏ ఒక్కరికి అన్యాయం జరగదు..

## ఎమ్మెల్యే పరిటాల సునీత





**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 22 :** రాప్తాడు నియోజకవర్గం మొత్తం గురువారం పసుపుమయం అయింది. పార్టీ కోసం పసుపు జెండా మోసి కష్టపడ్డ ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరగదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు నియోజకవర్గంలోని రామగిరి మండలం నసనకోట తిరుమల దేవర దేవస్థానం ప్రాంగణంలో మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప, అబ్జర్వర్ కృష్ణమ్మ, నియోజకవర్గ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తిరుమల దేవర, ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరించి టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు,మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. ఈరోజు నేను ఈ వేదిక మీద మాట్లాడుతున్నానంటే దానికి కారణం ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనన్నారు. ఆరోజు పరిటాల రవీంద్రని ఎన్టీఆర్ పార్టీలోకి ఆహ్వానించారని.. ఆ తర్వాత ఇక్కడ పార్టీని రవి ఎంతో బలంగా మార్చారన్నారు. ఆయనకు మంత్రి పదవి ఇవ్వకూడదని కొందరు అడ్డుపడినా ఎన్టీఆర్ పరిటాల రవికి మంత్రి పదవి ఇచ్చారన్నారు. ఆ తర్వాత నేను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా.. ఐదేళ్ల పాటు మంత్రిగా అవకాశం వచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు వలనేనన్నారు. గత ఐదేళ్ల పాటు పార్టీ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని నిలబడ్డారన్నారు. వైసీపీ ఎన్ని కష్టాలకు గురి చేసినా, కేసులు పెట్టినా బెదరకుండా పార్టీలో పని చేశారన్నారు. వారి కష్టం వలన నాకు భారీ మెజార్టీ వచ్చిందన్నారు. నా గెలుపు కోసం పని చేసిన ఏ ఒక్క నాయకుడు, కార్యకర్తలను మరవనన్నారు. ఇప్పటికే కొంత మందికి వివిధ రూపాల్లో న్యాయం జరిగిందని.. ఇంకా మిగిలిన వారికి కూడా ఈ నాలుగేళ్లలో కచ్చితంగా న్యాయం చేస్తానన్నారు. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న విషయాల్ని మనసులో పెట్టుకోవద్దని.. అంతా సమిష్టిగా పని చేయాలన్నారు. ఇది మీరు ఇచ్చిన విజయం అని.. మీ కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దుర్మార్గాలు అన్నీ ఇన్నీకావని.. మన అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేస్తే మహిళా కార్యకర్తలతో సహా అంతా రోడ్డెక్కారన్నారు. చివరకు ప్రాణ త్యాగలకైనా సిద్ధంగా నిలిచారన్నారు. ఇటు తోపు బ్రదర్స్ వలన మన కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. వారు చేసిన దౌర్జన్యాలను ఎదుర్కొని నిలిచామన్నారు. అయితే మరో ఏడాదిలోపు స్థానిక సంస్థలు ఎన్నికలు వస్తాయని.. ఆ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి చేయాలన్నారు. ఆరోజు పరిటాల రవీంద్ర జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో స్థానిక సంస్థల్ని ఏకగ్రీవం చేశారని.. అదే స్ఫూర్తితో మనం కూడా ఏకగ్రీవం దిశగా పని చేయాలని సూచించారు.

**రాప్తాడులో మళ్లీ అభివృద్ధి, సంక్షేమం కనిపిస్తోంది..**

గత ఐదేళ్లలో వైసీపీ పాలనలో రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం అన్నది మచ్చుకైనా కనిపించలేదన్నారు. పైగా వచ్చిన పరిశ్రమలు వెల్లగొట్టి.. భూములు కాజేస్తూ.. పాలన సాగించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ఒక నెలకు 47వేల 186మందికి, సుమారుగా 21 కోట్ల 9లక్ష రూపాయలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు ద్వారా 42 కిలోమీటర్లు సి.సి.రోడ్లు నిర్మాణం, 108 కిలోమీటర్లు బి.టి.రోడ్లు నిర్మాణం మొత్తం వంద కోట్ల వరకు ఖర్చు చేసినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ కింద ఇంతవరకు 269 లబ్దిదారులకు గాను 2 కోట్ల 60 లక్షలు పంపిణి చేశామని.. ఎల్ఓసీ కింద ముగ్గురికి 11 లక్షల 25 వేలు మంజూరు చేసినట్టు తెలిపారు. కార్బన్ సిటీ, తోపుదుర్తి, గొరిదిండ్ల, ముత్తవకుంట్ల గ్రామాలలో 4 కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణం, వందల సంఖ్యలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, గోకులం షెడ్స్, డ్రిప్ స్ప్రింక్లర్లు 10ఎకరాల లోపు పొలం ఉన్న రైతులకు వచ్చేలా చేశామన్నారు. మరోవైపు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నట్టు చెప్పారు. మొదటి సంతకమే మెగా డీఎస్సీ పైన పెట్టారు.. 16 వేలకు పైగా టీచర్ పోస్టులు,రాష్ట్రంలో 200 అన్న క్యాంటీన్లు, ప్రజల ఆస్తిని కాజేసే విధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20వేల రూపాయల ఆర్థిక సాయం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా.. అందరికీ అమ్మకు వందనం కింద 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. దీంతో పాటు నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలైన జీడిపల్లి – పేరూరు ప్రాజెక్టు, అనంతపురం రూరల్ పరిధిలోని నడిమివంకకు రక్షణ గోడ, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలలో తహసీల్దార్, హౌసింగ్ నిర్మాణంలో రాక్రీట్ సంస్థ పేరుతో మాజీ ఎమ్మెల్యే తోపు చేసిన అక్రమాలపై విచారణ వేగవంతం, కనగానపల్లి మండలంలో సోలార్ మరియు పవన విద్యుత్ పరిశ్రమలు రామగిరి బంగారు గనులను తెరిపించడం, జాకీ పరిశ్రమ వంటి 22అంశాలపై ప్రవేశపెట్టిన తీర్మాణాలను ఆమోదించారు. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు..

### పరిటాల రవి స్ఫూర్తితో పని చేయండి

**అధ్యక్షుడు, అబ్జర్వర్**

అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ పేరు చెబితే ఎక్కడైనా గుర్తొచ్చేది పరిటాల రవీంద్ర పేరు అని.. ఆయన ఒక బ్రాండ్ గా మారారని హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప, నియోజకవర్గ అబ్జర్వర్ కృష్ణమ్మ అన్నారు. ఆయన ఏవిధంగా ఆ రోజు కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొని నిలబడ్డారో.. మనం కూడా అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని వాటిన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మినీ మహానాడు అంటేనే మనకు ఒక పండుగ లాంటిదని.. ఈ పండుగ వాతావరణంలోనే మనం తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్ లో అమలు చేసే విధంగా పని చేయాలని సూచించారు. భవిష్యత్ వైసీపీ నుంచి రాష్ట్రానికి శాశ్వతంగా విముక్తి కల్పించే దిశగా కార్యకర్తలు పని చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని తెలిపారు.

# జగిత్యాల లో భారీ వర్షం

## - రోడ్లన్నీ జలమయం





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 22( రిపబ్లిక్ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం మధ్యాహ్నం నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో జిల్లా కేంద్రంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. తహశీల్ చౌరస్తా సమీప ప్రాంతం, ఆర్డీవో కార్యాలయ ప్రాంతం లోని రోడ్లు చెరువులను తలపింపజేశాయి. వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షం కురియడంతో మురికి కాలువలు నిండిపోయి, రోడ్లపై ప్రవహించే నీరు దుకాణాల్లోకి చేరడంతో, దుకాణాదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మున్సిపల్ శాఖ నిర్లక్ష్యంతో జగిత్యాలలో చినుకు పడితే చిత్తడే నని జిల్లా వాసులంతా వాపోతున్నారు. రాబోయే వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మురికి కాల్వలకు మరమ్మత్తులు చేయించి, వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేయాలని ప్రజలంతా కోరుతున్నారు.

# ఎండపల్లి మండలంలో "హిందూ ఎక్తా యాత్ర"

## - హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 22( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలంలో హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ ఐక్యవేదిక మండల కన్వీనర్ ఎనగంటి రమేష్ ఆధ్వర్యంలో "హిందూ ఎక్తా యాత్ర" నిర్వహించారు. ఎండపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం నుండి రాజారంపల్లి వివేకానంద విగ్రహం వరకు కాషాయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి రాజకీయ పార్టీలకతీతంగా హిందూ భావాన్ని చాటి పెద్ద యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు, ఎండపెల్లి మండల బిజెపి అధ్యక్షుడు రావు హనుమంత రావు, ఆయా గ్రామాల యువకులు అధిక సంఖ్యలో పాల్గొని,హిందువుల ఐక్యతను చాటి విజయవంతం చేశారు. .

# శ్రీ లక్ష్మి ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్లను దర్శించుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




**నంద్యాల, మే 22, రిపబ్లిక్ న్యూస్ ::**

నంద్యాల రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న %MS% నగర్ శ్రీ లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం 15 వ వర్షకోత్సవ ఉత్సవంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని శ్రీ లక్ష్మి ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్లను దర్శనం చేసుకున్నారు. గురువారం నంద్యాల ఎం ఎస్ నగర్ లోని వేంకటేశ్వరస్వామి ఆలయ 15 వార్షికోత్సవ పూజల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎంపీ శబరి కీ ఆలయ మర్యాద లతో స్వాగతం పలికి విశేష పూజలు చేయించి ఆలయ మర్యాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ ప్రసాద్ రాజు, బీజేపీ జిల్లా జనరల్ సెక్రెటరీ .గంగాధర్, RDRD జిల్లా అధ్యక్షులు నవీన్ గౌడ్, మండలం అధ్యక్షులు సతీష్, నంద్యాల పట్టణ అధ్యక్షులు కళ్యాణ్, ఎం ఎస్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

# ఫ్యాక్స్ లావాదేవీల సమాచారం కోరుతూ జిల్లా అధికారికి దరఖాస్తు

## - ఫ్యాక్స్ సీఈఓ స్పందించకపోవడంతో జిల్లా సహకార సంఘాల అధికారికి దరఖాస్తు

## - దరఖాస్తుదారుడు ఎలుక రాజు యాదవ్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 22( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి.. ( ఫ్యాక్స్ ) లోని 2018 జనవరి 01 నుండి 2025 మే 07 వరకు సంఘం నిర్వాహణ, ఆదాయ, వ్యయాల వివరాలతో పాటు సంఘంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఏ ప్రాతిపాదికన నియమించుకున్నారని, సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పూర్తి వివరాల సమాచారాన్ని కోరుతూ, వివరాలతో సహా నకలు పత్రాలు తనకు అందజేయాలని, నకలు పత్రాల ఖరీదు తాను చెల్లిస్తానని సహకార సంఘం సభ్యుడు ఎలుక రాజు సమాచార హక్కు చట్టం-2005 ద్వారా ఎండపల్లి ఫ్యాక్స్ సీఈఓ కు 2025 మే 07 రోజున దరఖాస్తు సమర్పించారు. కాగా తాను దరఖాస్తు సమర్పించే సమయంలోనే సీఈవో అసహనం వ్యక్తం చేస్తూ, అయిష్టంగానే తన దరఖాస్తు స్వీకరించాడని, తన దరఖాస్తుపై ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని ఎలుక రాజు ఆరోపించారు. ఈ విషయమై మే 22 గురువారం జగిత్యాల జిల్లా సహకార సంఘాల అధికారి మనోజ్ కుమార్ ను కలిసి ఇదే విషయంపై దరఖాస్తు సమర్పించినట్లు ఎలుక రాజు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 22 ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన సయ్యద్ ఆయేషాకు ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ. 33 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కును గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డా. కె. సంజయ్ లబ్ధిదారుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ నగర్ తాజా మాజీ సర్పంచ్ సయ్యద్ హైదర్ తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల త్యాగరాజస్వామి దేవస్థానం నందు ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..!



**నంద్యాల , మే 22, రిపబ్లిక్ న్యూస్::**

స్థానిక నంద్యాల పట్టణం స్టేట్ బ్యాంక్ కాలనీ లో వెలసిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజస్వామి దేవస్థానము నందు దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం కుంకుమార్చన తో ఆకు పూజ, అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల్లో రామ నామం, జై హనుమాన్, జై భజరంగ్ బలి అంటు నామస్మరణలతో మారుమ్రోగిందన్నారు. తెలుగు పంచాంగం ప్రకారం, మన దేశంలో హనుమాన్ జయంతిని రెండుసార్లు జరుపుకుంటారు. చైత్ర మాసంలో పౌర్ణమి తిథి రోజున ఒకసారి, వైశాఖ మాసంలో క్రిష్ణ పక్షంలో దశమి తిథి నాడు హనుమాన్ జయంతి జరుపుకుంటారు. చైత్ర మాసంలో శుద్ధ పౌర్ణమి రోజున హనుమంతుడు జన్మించాడని అందుకే ఈ రోజున హనుమాన్ జయంతి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. కనుక ఈరోజున వామనవతారమైన హనుమంతుడికి ఎంతో ఇష్టమైన వడపప్పు, ఆరటిపళ్ళు వంటివి నైవేద్యంగా సమర్పించి స్వామిని పూజించాలి. అంతే కాకుండా ఆంజనేయ స్వామికి ప్రీతికరమైన ఎర్రసింధూరం, ఆకుపూజలు చేయడం ద్వారా కూడా భూత ప్రేత పిశాచాలా దృష్టి మనపై పడకుండా స్వామి రక్షిస్తాడని తెలిపారు. అంతే కాకుండా హనుమాన్ జయంతి సందర్భంగా సాక్ష్యత్తు హనుమతుడికి గురుపూజ్యులైన శ్రీ రామచంద్రమూర్తిని ఆరాధించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని పురాణ ఇతిహాసాల్లో కూడా ఉందని తెలిపారు. హనుమాన్ జయంతి రోజున భగవంతుడిని కొలిచే సమయంలో ముందుగా హనుమంతుడి గురువైన శ్రీరామ చంద్రమూర్తిని శ్రీ రామ రామ రామేతి, రమే రామే మనోరమే సహస్త్ర నామ తత్తుల్యం రామనామ వరాణన్నే అంటూ రాముడిని ప్రార్ధించిన అనంతరం, హనుమంతుడి మంత్రం, మనోజపం మనోజపం మారుతతుల్య వేగం జితేంద్రియం బుద్ధిమతాం వరిష్టం వాతాత్మజం వానర యుద్ధ ముఖ్యం శ్రీరామ ధూతం శిరసా నమామి అన్న మంత్రాన్ని జాపిస్తూ స్వామిని ఆరాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ యం.శీనయ్య, శేఖర్, నాయీబ్రాహ్మణ బందువులు, మిత్రులు, ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొనడం జరిగింది.

# సైనిక్ స్కూల్ లో సత్తా చాటిన విద్యార్థులు




**ఆదిలాబాద్ జిల్లా మే 22 (రిపబ్లిక్ న్యూస్)**

ఇచ్చోడ మండలం లో సైనిక్ స్కూల్ లో అర్హత సాధించిన సన్షైన్ విద్యార్థులు మా సన్షైన్ స్కూల్ లో విద్యను అభ్యసిస్తూ సైనిక్ స్కూల్ లో అర్హత సాధించిన మా విద్యార్థులు అంబేద్కర్ మరియు గౌతం కృష్ణ . వీరిద్దరిని సన్షైన్ మేనేజ్మెంట్ తరుపున సత్కరించడం జరిగినదిఈ కార్యక్రమంలో లో ప్రిన్సిపాల్ విజయ్ మరియు యాజమాన్య బృందం గణేష్ రాకేష్ సంజయ్ మరియు టీచర్స్ పాల్గొన్నారు

# వైయస్ఆర్ పార్టీ అభిమాని మృతి పట్ల నివాళులర్పించిన పార్టీ నాయకులు..



**గుడుపల్లి మే. 22.25 (రిపబ్లిక్ న్యూస్)**

కుప్పం నియోజకవర్గం గుడుపల్లి మండలం సంగనపల్లి గ్రామం నందు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త వై యస్ జగన్ వీరాభిమాని %=%.వరదరాజులు ఈరోజు స్వర్గస్తులు అయినారు వారి భౌతికకాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ వై.కా.పా ఇంచార్జి వర్యులు కె ఆర్ జె భరత్ ,ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మరియు గుడుపల్లి మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసత్యాలు పలకడం అలవాటుగా మారింది నీకు జగన్?



**కర్నూలు, ప్రతినిధి**

**మే 22(రిపబ్లిక్ న్యూస్)**

11 రెడ్డి (జగన్ రెడ్డి)నిన్ను నీ దుర్మార్గపు పరిపాలనను ప్రజలు ఛీ కొట్టిన ఇంకా ప్రజలను మోసం చేసేదానికి నెలకోసారి మీడియా ముందుకు రావడం అసత్యాలు చెప్పడం బాబు లోకేష్ అదేవిధంగా పవన్ కళ్యాణ పై నోరు పారేసుకోవడం అలవాటుగా మారింది 2019 నుండి 2024 పరిపాలన సమయంలో ధన దాహంతో అనేక రకాల దోపిడీ లకు పాల్పడి ఈ రోజు సాక్ష్యాలతో సహా దొరికిన తరవాత కూడా ప్రజలను కల్లబొల్లి మాటలతో మోసం చేసి సానుభూతి పొందడానికి ప్రయత్నం చేస్తున్నావు సిగ్గు లేకుండా 11 రెడ్డి నువ్వు చేసిన దోపిడీలను సాక్ష్యాలతో నిరూపించి కచ్చితంగా జైల్ పంపడం జరుగుతుంది.

# నేడు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన



**కర్నూలు, ప్రతినిధి మే 22(రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు నియోజకవర్గ పరిధిలోని 19 వార్డుల్లో 31 రకాల అభివృద్ధి పనులకు శుక్రవారం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ శంకుస్థాపనలు చేయనున్నారని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ ఆర్థిక సంఘం, యన్‌క్యాప్, సాధారణ నిధులకు సంబంధించి 1,3,6,8,10, 13,14,15,16,18, 23,24,42,43,44,45,46,48,49 వార్డుల్లో అభివృద్ధి పనులకు శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేస్తారని కమిషనర్ పేర్కొన్నారు.

# మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాల పై అవగాహన కలిగి ఉండాలి..

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ధర్మారం మే 22 (రిపబ్లిక్ న్యూస్)**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన స్వశక్తి మహిళా సంఘాలకు ప్రభుత్వ పథకాల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వివిధ పథకాల పై మహిళ సంఘాల సభ్యులు అవగాహన కలిగి ఉండాలని గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వీలుగా ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం క్రింద ప్రతి సంవత్సరం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకుంటూ వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో మహిళలు రాణించాలని కలెక్టర్ సూచించారు.మహిళల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ శాఖలు చేపట్టిన వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు మహిళా సంఘాల సభ్యులకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు పథకాల పై వివరాలతో కూడిన బుక్ లెట్ అందించామని అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల రుణాలతో పాటు రాజీవ్ యువ వికాసం, ఎస్సి సబ్ ప్లాన్, కేంద్ర ప్రభుత్వం అందించే పిఎంఈజిపి, పిఎంఎఫ్ఎంఈ వంటి వివిధ పథకాలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక యూనిట్ స్థాపనకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు.

హార్టికల్చర్, వ్యవసాయ శాఖ లేదా ఇతర వాణిజ్య కార్యకలాపాల రూపకల్పన పై ఎటువంటి సందేహాలు ఉన్నా అధికారులు పూర్తి స్థాయిలో సహాకారం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన పెంచుకోని, వీటి ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. త్వరలో మండల స్థాయిలో కూడా మహిళా సంఘాలకు ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పిస్తామని అన్నారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, డి డబ్ల్యు ఓ, వేణుగోపాల్, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, డి ఎం %ఆ% హెచ్. ఓ .డా. అన్న ప్రసన్న కుమారి, బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సమష్టి కోసం కష్టపడదాం

**మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకిరి కమలమ్మ**




**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం. మే 22 :**మినీ మహానాడులో మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకిరి కమలమ్మ మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో అవకాశం కల్పించినటువంటి తాడిపత్రి ఎమ్మెల్యే ఆస్మిత్ రెడ్డి,మంత్రి పయ్యావుల కేశవ,అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,అందరి ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ .. నాకు మాల కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇచ్చినంటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ...నన్ను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన అన్నింటికి ఓర్చుకొని పార్టీలో సమిష్టిగా పనిచేసినందుకుగాను మా పితృ సమానుడు జేసి ప్రభాకర్ రెడ్డి ఆశీస్సులతో ఈ రోజు తెలుగుదేశం పార్టీ కోసం నా జాతి కోసం పనిచేసేందుకు అవకాశం కల్పించిన పార్టీకి పనిచేసినందుకుగాను నాకు ఈ అవకాశం కల్పించారు కనుక ఈ మహానాడులో నేను గర్వంగా చెప్పగలుగుతున్నాను. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ప్రతి కార్యకర్త ముందుకెళ్లాలని కోరారు.

# జడ్పీ చైర్మన్ ఛాంబర్ లో జగన్ ఫోటో వివాదం

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్**



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 22 :**
అనుమతి లేకుండా జెడ్పీ చైర్ పర్సన్ ఛాంబర్ లోకి వెళ్ళి దుర్భాషలాడారని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో వైసీపీ యువజన విభాగం నాయకులు, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఒక బీసీ మహిళ కు అవమానం జరిగిందనీ ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించారని అమిలీనేని సురేంద్ర బాబు,%మీా% రాజు, అర్బన్ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ముగ్గురు ఎమ్మెల్యేలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ ఫిర్యాదు చేశారు.

# అహుడా లేఅవుట్ తనిఖీ

**ఎంఐజి కొత్త లేఅవుట్ కోసం స్థల పరిశీలన**

**జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 22 :** కూడేరు మండలం గోట్కూరు అహుడా లేఅవుట్ ను గురువారం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తనిఖీ చేశారు. అనంతరం అహుడా లేఅవుట్ లో వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అనంతరం రూరల్ పరిధిలోని రాచానపల్లి గ్రామం వద్ద అహుడా ఎంఐజి కొత్త లేఅవుట్ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అహుడా అధికారులు తడితారులు పాల్గొన్నారు.



# ఘనంగా తోపుదుర్తి వారి నిశ్చితార్థ కార్యక్రమం

**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 22 :**
రాప్తాడు నియోజకవర్గం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కుమార్తె తోపుదుర్తి మోక్షిత విష్ణుప్రియ నిశ్చితార్థ శుభ కార్యక్రమం హైదరాబాద్ లోని "ది సెలెస్టీ కన్వెన్షన్" సెంటర్లో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలో తోపుదుర్తి కుటుంబ సభ్యులు,నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చౌక ధాన్యపు డిపో ఆకస్మిక తనిఖీ

**పథకాల అమలులో లోపాలు లేకుండా చర్యలు చేపడతాం -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**





**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం అర్బన్ మే 22 :**
జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడా కూడా లోపదోషాలు లేకుండా అమలుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని సాయినగర్ 2వ క్రాస్ లో ఉన్న 134వ చౌకధాన్యపు డిపోని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీరో క్రాస్, 1వ క్రాస్, 2వ క్రాస్ లో ఉన్న కార్డుదారుల ఇల్లు వద్దకు వెళ్లి పలు వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా షేక్ అర్షియ, అరుణమ్మ, తదితర లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి బియ్యం తీసుకున్నారా, పంచదార తీసుకున్నారా, యూపీఐ పేమెంట్ తీసుకుంటారా, బియ్యం నాణ్యతగా ఉన్నాయా, డబ్బు ఏమైనా ఇచ్చారా, మీ డీలర్ ఎవరు, వారి పేరు ఏంటి, ఏ సమయానికి ఎండియు ఆపరేటర్లు వస్తారు, ఎప్పటినుంచి ఎప్పటి వరకు అందుబాటులో ఉంటారు, ప్రభుత్వ నుంచి వచ్చే బియ్యం, పంచదార, గోధుమపిండి నాణ్యతగా ఉన్నాయా, బియ్యంతో అన్నం వండుతారా, డీలర్ పట్ల ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా, తదితర వివరాలను వారి నుంచి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాయినగర్ 2వ క్రాస్ లో ఉన్న 134వ చౌకధాన్యపు డిపోని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఆర్టిజిఎస్ ద్వారా తీసుకునే ఫీడ్ బ్యాక్ లో అర్బన్ మండలంలో ఎక్కువ మంది కార్డుదారులు బియ్యం యొక్క నాణ్యత బాలేదని చెప్పడం వల్ల దానిని అనలైజ్ చేసి ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో తనిఖీ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, తహసిల్దార్లు అందరూ కూడా ఎఫ్పి షాప్ డీలర్లు, ఎండియు ఆపరేటర్ల పనితీరు, వారిపైన ఉన్న ఫీడ్బ్యాక్ బట్టి ర్యాండంగా ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. కార్డుదారులు ముగ్గురి ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడడం జరిగిందని, ఈ డిపో పరిధిలో ఎలాంటి ఇబ్బందులు తెలియలేదని, అయితే జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు ఉండకూడదనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామన్నారు. ప్రాథమిక డేటా ప్రకారం అనంతపురం రూరల్, గుంతకల్లు మండలాల్లో బియ్యం తక్కువ ఇస్తున్నారని ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయని, ఆ రెండు మండలాలపై దృష్టి పెడతామన్నారు. ఆన్లైన్ యాప్ ద్వారా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. కొంతమంది ఎండియు ఆపరేటర్లు, దీపం పథకం కింద ఉన్న డెలివరీ బాయ్స్ ప్రవర్తనను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని, వృత్తిపరమైన ప్రవర్తన ఎలా ఉండాలి, ప్రభుత్వ నుంచి ఉన్న అంచనాలు ఏమిటి అనేది వారికి తెలియజేస్తామన్నారు. తర్వాత కూడా వారి పనితీరు బాలేకపోతే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పథకాలు అమలుకు సంబంధించి ర్యాండంగా తనిఖీలు ఉంటాయని, పథకాల అమలు బాగుండాలనేదే తమ ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటేశ్వరరావు, తహసిల్దార్ హరికుమార్, సిఎస్డిటి రామకృష్ణ, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# పరాకాష్టకు చేరిన టీడీపీ నేతల దౌర్జన్యాలు

**దౌర్జన్యంగా ఛాంబర్ లోకి ప్రవేశించిన వారిపై చర్యలు తీసుకోండి**

**ఎస్పీని కోరిక మేయర్,డిప్యూటీ మేయర్**



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 22 :**
నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లోకి అక్రమంగా ప్రవేశించిన టీడీపీ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య డిమాండ్ చేశారు.మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య వైసీపీ నేతలతో కలిసి గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ జగదీష్ ను కలిసి మేయర్ ఛాంబర్ జరిగిన ఘటనను ఎస్పీకి వివరించారు .తాను పరిశీలిస్తానని అడిషనల్ ఎస్పీకి పిర్యాదు చేయాలని ఎస్పీ సూచించడంతో అడిషనల్ ఎస్పీ రమణ మూర్తికి కలిసి టీడీపీ నేతలు లక్ష్మీనరసింహ,సరిపుటి శ్రీకాంత్,నారాయణ స్వామి,నాగార్జున తదితరులపై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వైసీపీ ప్రభుత్వం కంటే రెట్టింపు సంక్షేమ పథకాలను అందిస్తామని హామీలు ఇచ్చి టిడిపి పార్ట్%ట% అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఏ ఒక్క హామీని అమలు చేయకుండా దాడులు,దౌర్జన్యాలు, అక్రమ కేసులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు.కూటమి పాలనలో టీడీపీ నేతలు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారన్నారు.తాను ఛాంబర్ లో లేని సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు ఏర్పాటు చేయడం టీడీపీ నేతల దౌర్జన్యాలు పరాకాష్టకు నిదర్శనమన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు ఫోటో నా ఛాంబర్ లో పెట్టాలి అనుకుంటే కమిషనర్ ద్వారా ఏర్పాటు చేయాలని, అలా కాకుండా దౌర్జన్యంగా తన ఛాంబర్ తాళాలను అటెండర్ ను బెదిరించి లాక్కుని వెళ్లి తన చైర్ ను త్రోసివేసి,తన టేబుల్ పై ఉన్న ఫైల్స్ విసిరేసి,చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఫోటోలను ఏర్పాటు చేసిన తీరును ఖండిస్తున్నామన్నారు.రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తోందో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందో ప్రజలంతా గమనించాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అక్రమ కేసులు దౌర్జన్యాలు అధికమయ్యాయని,మేయర్ ఛాంబర్ కే రక్షణ లేనపుడు సామాన్య ప్రజలకు ఇక రక్షణ ఎక్కడ ఉంటుందని ఆయన ప్రశ్నించారు. అదికారంలో ఉన్నాం ఏమి చేసినా చెల్లుతుంది అని భావిస్తే ప్రజలు అన్ని చూస్తుంటారని ప్రజలే మీకు బుద్ధిచెపుతారని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు మేయర్ గా అవకాశం కల్పించాలని భావించి తనను నియమిస్తే తనను అవమానించేలా టీడీపీ నేతలు వ్యవహరించిన తీరు ముస్లింల పట్ల మీకున్న చిన్నచూపు కాదా అని ప్రశ్నించారు. అదే విధంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో సైతం జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఛాంబర్ లో సైతం టీడీపీ ప్రజాప్రతినిధులు సిఈఓతో మీడియా సమక్షంలోనే దురుసుగా ప్రవర్తించారని ఇక నాలుగు గోడల మధ్య అధికారులతో వీరి వ్యవహార శైలి ఏ విధంగా ప్రజలు గమనించాలన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు 4.0 అని చెపుతున్నారని,మీ నేతల వ్యవహార శైలిని గమనించి వారిని సరిచేయడం పై దృష్టి సారించాలని సూచించారు. టీడీపీ నేతల దౌర్జన్యాలపై చట్టపరంగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు.
డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ క్యాబినెట్ ర్యాంక్ జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఛాంబర్,మేయర్ మహమ్మద్ వసీం ఛాంబర్ లలో టీడీపీ నేతల వ్యవహరించిన తీరు వారి అధికార దుర్వినియోగంకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు.టీడీపీ నేతల తీరును నిరసిస్తూ క్రమశిక్షణ కలిగిన పార్టీ నేతలుగా చట్ట ప్రకారం తమ పోరాటం కొనసాగిస్తామని ఆమె పేర్కొన్నారు.
ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెన్నోబిలేశు మాట్లాడుతూ జిల్లా పరిషత్ కార్యాలయంలో టీడీపీ ప్రజాప్రతినిధులు జగనన్న ఫోటో చూసి వీధి రౌడీలలాగా,పశువుల కాపరులు కంటే దిగజారి అధికారులతో వ్యవహరించారని ఘాటుగా విమర్శించారు.ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని,మీడియా పబ్లిసిటీ కోసం,నారా లోకేష్ దృష్టిలో పడేందుకు జెడ్పి ఛాంబర్ లో టీడీపీ ఎమ్మెల్యే లు వ్యవహరించారని ఆరోపించారు. అదే విధంగా నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో అక్రమంగా ప్రవేశించి సీఎం చంద్రబాబు నాయుడు ఫోటోలు ఏర్పాటు చేయడం ఏమి సంప్రదాయం అని ప్రశ్నించారు.ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే తాము కూడా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్,జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు కాగజ్ ఘర్ రిజ్వాన్,కార్పొరేటర్లు కమల్ భూషణ్,ఇషాక్,శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు,నాయకులు దాదు,కాకర్ల శీనా,దాదా ఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే

**ఆధునీకరణ మనలను మంచి వైపు నడిపించాలి -బయోడైవర్సిటీ పుస్తకావిష్కరణలో పవన్ కళ్యాణ్**

విజయవాడ,మే22: ప్రకృతిని సంరక్షించడం, కాపాడుకోవడం అందరి బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అందరికీ ప్రకృతి నుంచీ తీసుకోవడమే కానీ ప్రకృతికి ఇవ్వడం అలవాటు లేకుండా పోయిందన్నారు. కానీ ప్రకృతిని పరిరక్షించుకుంటేనే మనం ఉంటామని అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం 2025 వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటప్పకొండ పుణ్యక్షేత్రం బయోడైవర్సిటీ పుస్తకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పుస్తక రచయిత డా. ఓ అ నాయక్. ఆవిష్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తన 8 ఎకరాల




పొలంలో దున్నడం మానేసి, అక్కడ సహజంగా పెరిగే మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. మన ఇంట్లో మనం ఏం చేయగలం అనేది ఆలోచించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం పెడితే ఎంత బలంగా పని చేస్తుందో చూడాలన్నారు. ఒక చిన్న మొక్కను నాటడం గొప్ప పని అయితే వనజీవి రామయ్య తన జీవితంతో ఏకంగా లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. సహజంగా ఏర్పడిన మడ అడవులు సముద్రం దగ్గర ఉంటూ మనలని రక్షిస్తాయన్నారు.అయితే, ఇటీవల మడ అడవులను కూడా నాశనం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తాను చిన్నపుడు స్కూలులో చూసిన చెట్టును కొట్టేసిన ఘటన తనకు మొక్కలు పెంచే ఆలోచన తెచ్చిందని పవన్ కళ్యాణ్ అన్నారు. చదువుకున్న మన విజ్ఞానం అహంకారాన్ని ఇచ్చిందని, ప్రకృతి పట్ల నిర్లక్ష్యం పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవ వైవిధ్యం పెంచడం మనందరి బాధ్యత అని.. ఒక పార్టీనో, ఒక వ్యక్తినో మనం నిందించలేమని పేర్కొన్నారు.

# యోగాకు అత్యధిక ప్రాధాన్యతనివ్వండి

## ప్రతి మండలంలో 200 మంది యోగ శిక్షకులుగా శిక్షణ ఇవ్వాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, మే, 22, రిపబ్లిక్ న్యూస్ :-**
మానవ దైనందిన జీవితంలో యోగాకు అత్యధిక ప్రాముఖ్యత ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి ధ్రువీకరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యోగా కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి ప్రభుత్వం సూచించిన కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో యోగ ఆంధ్రా - 2025 కార్యక్రమాలపై ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు యోగ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన తీసుకొస్తూ కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం సూచించింది అన్నారు. 2014లో ఐకారాజ్య సమితి అసెంబ్లీలో జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేలా తీర్మానం చేయడం జరిగిందన్నారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం జూన్ 21వ తేది నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అన్నారు. ఈ సంవత్సరం జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21వ తేది నుండి ఒక నెల రోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవ ప్రారంభ వేడుకను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా నుండి గుర్తించిన యోగ గురువులు, శిక్షకులకు ఢిల్లీలోని మొరార్జీ దేశాయ్ యోగ ఇన్స్టిట్యూట్ నుండి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన శిక్షకులు మండల స్థాయిలో 200 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు మిగతా వారికి శిక్షణా ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ అంశంలో మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ పట్టణాల్లో జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో యోగా నేపథ్యానికి సంబంధించి ఆకర్షణీయమైన పెయింటింగ్స్ వేయించాలని మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు.అదే విధంగా 4 పర్యాటక ప్రాంతాల్లో కూడా యోగ ఆంధ్రా కార్యక్రమాలు నిర్వహించాలని...అందులో శ్రీశైలం దేవస్థానం ప్రాంగణంలో మే 31వ తేదిన, జూన్ 7వ తేదీన మహానంది దేవస్థానం ప్రాంగణంలో, జూన్ 13వ తేదీన బెల్లుం గుహల వద్ద, జూన్ 20వ తేదీన పచ్చర్ల జంగిల్ క్యాంప్ లో యోగా నిర్వహణ కార్యక్రమాలకు సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లా కేంద్రంలో జూన్ 16వ తేదీన 5వేల మంది విద్యార్థులతో యోగ కార్యక్రమం చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన కూడా 75 సంవత్సరాలు పైబడిన వారిని కూడా యోగ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారి కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా ఈ 26వ తేది నుండి 30వ తేది వరకు గ్రామ స్థాయిలో యోగ ఫర్ ఆల్ కాన్సెప్ట్ పై పోటీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలను జూన్ 2వ తేది నుండి 7వ తేది వరకు మండల స్థాయి జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. మండల స్థాయిలో గెలుపొందినవారు జిల్లా స్థాయిలో జూన్ 9వ తేది నుండి 14వ తేది వరకు జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు విశాఖపట్నంలో ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద యోగ ఆంధ్రా-2025 కు సంబంధించి పోస్టర్లను ఏర్పాటు చేసేలా చూడాలన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణలోని లోపాలను సరిదిద్దండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, మే, 22 , రిపబ్లిక్ న్యూస్:-**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పౌర సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజా అభిప్రాయ సేకరణలో లోపాలను సరిదిద్దాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా అభిప్రాయ సేకరణపై ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పౌర సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజా అభిప్రాయ సేకరణలో లోపాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుండి వాట్సాప్, ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజా అభిప్రాయాలను సేకరించడం జరుగుతోందన్నారు. అందులో జిల్లాలో ఉన్న దేవాలయాల్లో ప్రజలకు కల్పిస్తున్న సదుపాయాలు, ప్రసాద నాణ్యతపై ప్రజా అభిప్రాయ సేకరణ సంతృప్తికరంగా ఉందని కేవలం దైవ దర్శనం విషయంలో అసంతృప్తిగా ఉన్నట్లు ప్రజలు అభిప్రాయం వెల్లిబుచ్చారన్నారు. అదే విధంగా ఆర్టీసీకి సంబంధించి జిల్లాలో ఏడు డిపోలు, 13 బస్టాండ్లు ఉన్నాయని సంబంధిత ఆర్టీసీ ప్రాంగణాలలో పరిశుభ్రత, ప్రయాణికులకు సరిపడా మరుగుదొడ్లు, బస్సులు సరైన సమయానికి బయలుదేరుతున్నాయా ? అదేవిధంగా గమ్యానికి సరైన సమయానికి చేరుకుంటున్నాయా ? అన్న విషయాలపై ప్రభుత్వం ఆరా తీస్తుందని ఈ మేరకు సంబంధిత డిపో మేనేజర్లు, ఆర్టీసీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. నంద్యాల జిల్లా కేంద్రం నుండి ప్రతిరోజు 19వేల మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారని బస్టాండ్లో సరిపడా టాయిలెట్స్, త్రాగునీటి వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎం ను కలెక్టర్ ఆదేశించారు.
అలాగే ఇంటింటి చెత్త సేకరణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిడిఓలు, ఈఓఆర్డీలు, మున్సిపల్ కమీషనర్లు, డిపిఓలను కలెక్టర్ ఆదేశించారు. అలాగే దీపం పథకం క్రింద ఇంటింటికి చేరవే గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం నిర్దేశించిన ధరకే ఇస్తున్నారా లేక ? డెలివరీ బాయ్స్ అధికంగా వసూలు వస్తువులు చేస్తున్నారా ? తదితర అంశాలపై పర్యవేక్షించాలని పౌరసరఫరాల అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

# అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబు లక్ష్యం

## పార్టీకి నష్టం కలిగేలా అంతర్గత విమర్శలు మానండని

## తనను విమర్శించే టీడీపీ ప్రజా ప్రతినిధులకు చురకలు అంటించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





**నంద్యాల , మే 22, రిపబ్లిక్ న్యూస్ ::**
తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీదులో కొందరు తాకట్టుపెట్టాడన్ని జీర్ణించుకోలేని దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించి ఆరు నెలల్లోనే అధికారంలోకి వచ్చి అభివృద్ధి, సంక్షేమంతో పాటు తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంచిన యుగపురుషుడని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.గురువారం నంద్యాల టెక్కె మార్కెట్ యార్డు ఆవరణలో టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ అధ్యక్షతన జిల్లా టీడీపీ మినీ మహానాడు జరిగింది.
నంద్యాల జిల్లా టీడీపీమినీ మహానాడుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు బి సి జనార్ధన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్ లు హాజరుకాగా, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయ సూర్య, ఏడు అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు.ఈ జిల్లా మినీ టీడీపీ మహానాడు లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ 1983 లో తెలుగుదేశం పార్టీనీ స్థాపించేందుకు ఆనాడు నందమూరి తారక రామారావు స్వయంగా చేతితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖులకు ఉత్తరాలు వ్రాచారని, ఆ సన్నాహక సమావేశంకు వచ్చిన ఆనాటి ప్రముఖుల ముందు క్రింద కూర్చోని తన గురుత్వాన్ని ఎన్ టీ ఆర్ చాటుకున్నారని గుర్తు చేశారు. ప్రపంచంలోనీ తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్ టీ ఆర్ కే దక్కుతుందన్నారు.
టీడీపీ 43 ఏళ్ల సుధీర్గ ప్రయాణంలో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొందని, భారతదేశ రాజకీయాల్లో టీడీపీ క్రియా శీలక రాజకీయ పాత్ర పోసించిందన్నారు. అధికారపక్షం, ప్రతిపక్షంగా ఉమ్మడి రాష్ట్రంలో, విభజిత ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ ప్రజలకు సేవలంధించిందన్నారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ముందుకు సాగుతుందని, విజనరీ నేత చంద్రబాబు వల్ల మరో 30 ఏళ్ళు టీడీపీ అధికారంలో ఉంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధీమా వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లాలో టీడీపీ ఐక్యతకు, బలోపేతంకు నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేద్దాం అన్నారు.
వైసీపీ నేత జగన్ గడ్డ కడపలో టీడీపీ రాష్ట్ర మాహాసభలు మూడు రోజులు జరగనున్నాయి ఈ నెలాఖరులో, రాయలసీమ పౌరుషం టీడీపీ రాష్ట్ర మహాసభల్లో చూపిద్దామని, పులివెందుల గడ్డ అబ్బా అనేలా టీడీపీ రాష్ట్ర మహాసభల పండుగ జరుపుకుందామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు.
రాజధాని లేని రాష్ట్రానికి అమరావతి రాజధాని గా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా పునర్నిర్మానం పనులు మొదలు పెట్టించిన సీఎం చంద్రబాబు, నంద్యాల జిల్లా అభివృద్ధికీ కూడా 2000 వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని, నంద్యాల జిల్లా లో కేంద్ర ప్రభుత్వం ద్వారా, విమానాయ, రైల్వేశాఖ, జాతీయ రహదారుల శాఖల ద్వారా వాటి నిర్మాణం పనులకు నిధులు రాబట్టేందుకు ఎంపీ గా ఢిల్లీ లో నిరంతరం పని చేస్తున్నానని, ఏడు నియోజకవర్గం ఎమ్మెల్యే లకు ఎంపీ నిధులు కూడా సమానంగా అందించి అభివృద్ధి పాటుపడుతున్నానని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. పార్లమెంట్ పరిధిలో కొందరు ప్రజా ప్రతినిధులు ఎంపీ గా తనపై వ్యక్తి గతంగా విమర్శలు, ఆవాక్కులు చావాక్కులు మాట్లాడుతున్నారని, వాటిని నేను లెక్కచేయనని, నాపై విమర్శలు మాని టీడీపీ నిర్మాణం, ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించాలని జిల్లా మహానాడు వేదికగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చురకలు అంటించారు.

## కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో నంద్యాల జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ ప్రత్యేక పూజలు..!



**పాణ్యం, ప్రతినిధి, మే,21,ప్రజా రిపబ్లిక్ న్యూస్:**
ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో నంద్యాల జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం.రామకృష్ణ, అర్చకులు సురేష్ శర్మ, క్రిష్ణయ్య శర్మ స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ కు పూలమాలలు, శాలువలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

### -జూన్ 10 వ తేదీన నంద్యాల లో దివ్యాంగుల కోసం మెడికల్ క్యాంప్





**నంద్యాల, మే 22 ,రిపబ్లిక్ న్యూస్ ::** దివ్యాంగుల కోసం జూన్ 10 వ తేదీన నంద్యాల పట్టణంలో ఆధునిక కృత్రిమ పరికరాలు అమర్చే మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.
నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలోని ఎంపీ కార్యాలయం ఆవరణలో గురువారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజల నుంచి వినతి పత్రాలు తీసుకున్నారు. తమ సమస్యలకు ప్రభుత్వ అధికారుల ద్వారా పరిస్కారం చూపాలని వందలాది మంది అర్జీ దారులు ఎంపీ ఆఫీస్ కు క్యూ కట్టారు. పోలీసు, రెవిన్యూ, తదితర శాఖల ద్వారా తమ అర్జీలకు పరిస్కారం చూపాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని కోరుతూ వినతి పత్రాలు అందించారు. కొన్ని సమస్యలు ఆయా శాఖల అధికారుల దృష్టికీ ఎంపీ ఫోన్ ద్వారా తీసుకెళ్లి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. మరి కొన్ని వినతులు అధికారుల ద్వారా దశల వారిగా పరిస్కారం చూపుతానని ఎంపీ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. మాజీ సైనికులు, వారి పిల్లల చదువుల కోసం కృషి చేస్తానని, దివ్యాంగులకు వారికీ అవసరమైన పరికరాలు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తామని ఎంపీ శబరి హామీ ఇచ్చారు.సీనియర్ పాత్రికేయుడు ఎస్ ఆర్ షరీఫ్ కు ఒక కాలు తొలగించడంతో తమకు సహకరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని కోరడంతో మీకు తాను అండగా ఉంటూ మీకు ఆధునిక కృతిమ కాలు ఏర్పాటు చేయించి, మూడు కాళ్ళ బ్యాటరీ స్కూటర్ కూడా ఇప్పిస్తానని షరీఫ్ కు ఎంపీ శబరి హామీ ఇచ్చారు.

## నంద్యాలలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర....

### పాల్గొన్న ఎంపీ బైరెడ్డి శబరి ,కౌన్సిలర్ కండే శ్యామ్

### జనసేన నాయకులు మారచు గురు బాబు





**నంద్యాల మే 22 రిపబ్లిక్ న్యూస్**
పట్టణంలో హిందూ సురక్ష సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర గురువారం వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగాహిందువుల జన సందోహం నడుమ సూగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం పల్లకి లో సీత రామ లక్ష్మణుల ఆంజనేయ స్వామి ప్రతిమల ఊరేగింపుతో హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. కాసాయి జెండాల చేత భూని రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అనే నినాదాలతో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర సాగింది.జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నామ స్మరణంతో ప్రధాన వీధి హనుమాన్ శోభాయాత్ర సాగించారు టేక్కె మార్కెట్ నుండి శ్రీనివాస్ సెంటర్, కల్పనా సెంటర్ , ఆంజనేయ స్వామి దేవాలయం వరకు హనుమాన్ శోభయాత్ర సాగింది, హిందువులు ఎంతో ఉత్సాహంగా హనుమాన్ శోభ యాత్రలో పాల్గొని విజయవంతం చేశారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ సంఘాల నాయకులు, నంద్యాల పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు,
శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com